అనుదినం... జనస్వరం

వరంగల్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



పోరు కెరటం... చాకలి ఐలమ్మ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మకు ప్రత్యేకత

భూ పోరాటంలో పట్టు వదలని వీరవనిత

విస్నూర్ దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరించిన ధీరవనిత

ఐలమ్మ పోరాటం ఆదర్శం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఐలమ్మ పోరాటమే ఉద్యమాలకు ఊపిరి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సారయ్య

నేడు అధికారికంగా 39వ వర్ధంతి వేడుకలు

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, వర్ధంతి



నవతెలంగాణ-పాలకుర్తి

నిజం నిరంకుశత్వాన్ని, విస్నూర్ దేశ్ముక్ ఆగడాలను ఎదిరించిన ధీరవనిత చాకలి ఐలమ్మ పోరు కెరటంగా నిలిచింది. ముష్కర రజాకారులను తరిమికొట్టి తెలంగాణలో వ్యవసాయ విప్లవం రగిలించిన అగ్నికణం. పండిన పంటను దోచుకోవడానికి వచ్చిన ముష్కరులను వీరవనత చాకలి ఐలమ్మ. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాగ సాయుధ పోరాటంలో రాజీలేని పోరాటం చేసి, విస్నూర్ దేశ్ముక్, రజాకారు గుండాల ఆగడాలను కమ్యూనిస్టు యోధుల అండదండలతో గడగడలాడించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు సిపిఎం మండల, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

ఐలమ్మ కుటుంబ నేపథ్యం...

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఉమ్మడి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఓరుగంటి మల్లమ్మ, సాయి మల్లు దంపతులకు 1895 లో జన్మించింది. మల్లమ్మ సాయి మల్లు దంపతులకు ఆరుగురు కుమార్తెలు, నలుగురు కుమారులు. ఐలమ్మ నాలుగవ సంతానం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రస్తుత జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మకు వివాహం జరిగింది. ఐలమ్మ నరసయ్య దంపతులకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. ఐలమ్మ కుటుంబం రజక వత్తి చేసుకొని జీవనాన్ని సాగిస్తుండేది. ఐలమ్మ కుమార్తె సోమనసమ్మను రజాకార్ గుండాలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ భర్త నరసయ్య సోదరుడు సోమల్లయ్యతో కలిసి భూ పోరాట ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

నేడు ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను నిర్వహించేందుకు పాలకుర్తిలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఐలమ్మ విగ్రహం వద్ద పూలతో అలంకరించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేదికను ఏర్పాటు చేశారు.



ఐలమ్మ పోరాటం ఆదర్శం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భూ పోరాటం ఆదర్శంగా నిలిచిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఐలమ్మ భూ పోరాటం ప్రపంచ స్థాయిలో లిఖించబడ్డదని కొనియాడారు. ఐలమ్మ భూ పోరాటానికి ప్రత్యేక గుర్తింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఐలమ్మ విగ్రహాన్ని తొలగించిన అధికారులు పునర్ ప్రతిష్టించడంతో ఐలమ్మ విగ్రహం వద్ద వెసులుబాటు లేకపోవడంతో జయంతి వేడుకలనాటికి పూర్తిస్థాయిలో విస్తరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఐలమ్మ భూ పోరాట స్పూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు హాజరవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్లు తెలిపారు.



ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం : సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ భూ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్పూరి దాయకమని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేశామని తెలి పారు. ఐలమ్మ పోరాట స్పూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదతం చేస్తామని అన్నారు. వర్ధంతిని విజయవంతం చేసేందుకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేస్తామని అన్నారు.

భూ పోరాటంలో ఐలమ్మ పాత్ర

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన ముక్తిదారు కొండలరావు పట్టాభూమిని ఐలమ్మ కౌలుకు తీసుకొని సాగు చేసుకునేది. విసునూరు దేశ్ముక్ గుండాలను తరిమికొట్టిన కేసులో ఐలమ్మ భర్త నరసయ్య, ఐలమ్మ ఇద్దరూ కుమారులు సోమయ్య లచ్చయ్యను పోలీసులు అరెస్టు చేసి సెంట్రల్ జైల్లో పెట్టారు. సాగు చేసిన పంట పొలాలు ఎండిపోయాయి. ఐలమ్మ తో పాటు ఆమె భర్త నరసయ్య కుమారులు సోమయ్య, లచ్చయ్య జైలుకు వెళ్లడంతో సాగుభూమిని స్వాధీనం చేసుకునేందుకు దేశముక్ ప్రయత్నించాడు. ఐలమ్మ సాగు చేసుకుంటున్న కౌలు భూమిని పట్టాదారు మల్లంపల్లి గ్రామానికి చెందిన కొండలరావు దేశ్ముఖ్ తన పేరున బలవంతంగా శేషగిరిరావు తో అగ్రిమెంటు రాయించు కున్నాడు. అగ్రిమెంటు రాయించుకున్న దేశ్ముఖ్ భూమి తనదేనంటూ పంట పొలం ధ్వంసం చేసేందుకు పతకం రచించాడు.



దేశ్ముఖ్ పథకాన్ని పసిగట్టిన ఐలమ్మ తను సాగు చేసిన పంటను కాపాడుకునేందుకు ఆంధ్ర మహాసభ నేతలు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, కె రామచంద్రారెడ్డి తో పాటు చురుకైన కార్యకర్తలను పాలకుర్తికి పంపించింది. పంట పొలాలను కోసుకొనేందుకు దేశముక్ తన గూండాలను మల్లంపల్లి కి పంపించాడు. గుండాలను ఎదుర్కొనేందుకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి తో పాటు కొంతమంది కార్యకర్తలు పథకం ప్రకారం పంట పొలం వద్దకు చేరుకున్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్న దేశ్ముక్ గుండాలు సంఘం కార్యకర్తలపై దాడికి దిగారు. విసునూరు దేశ్ముక్ గుండాలను ఆంధ్ర మహాసభ కార్యకర్తలు ప్రతిగడించి, కర్రలతో, కారంపొడితో, ఎర్రజెండాలు చేతపట్టి ఎదురు తిరగడంతో గుండలు బ్రతుకు జీవుడా అంటూ పరుపులు పెట్టారు. ఆంధ్ర మహాసభకు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్ర మహాసభ నాయకులు, కార్యకర్తలు వరి పంటను కోసి ఐలమ్మ ఇంటికి చేర్చారు. విసునూరు దేశ్ముక్ గుండాల పథకం భగ్నం కావడంతో దేశ్ముక్కు ఆంధ్ర మహాసభ నాయకులపై విసునూరు పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారు. కేసులో ఎవరికి శిక్ష పడకుండా కోర్టు జామీనుపై విడుదల చేసింది. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా పోరాడి, విసునూరు దేశముక్ ఆగడాలను ఎదిరించి తొలి భూ పోరాటానికి ఐలమ్మ నాంది పలికింది. ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న పాలకుర్తి లో గల తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.

ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణ వేణి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పైన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 80రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ సంబంధిత సమస్యలు, కుటుంబ సమస్యలు తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.



సీపీని కలిసిన ఎస్సై రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాకేష రెడ్డి సోమవారం వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పా గుచ్చాలు అందజేశారు. నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తూ, పోలీస్ శాఖ కీర్తి, ప్రతిష్ఠలు తీసుకరావాలని పోలీస్ కమిషనర్ ఎస్సై రాకేష్‌రెడ్డికి సూచించారు.



బందెల దొడ్డి స్థలం జీపీ స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామపంచాయతీ పూర్వం నుండి నేటి వరకు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న బందెల దొడ్డి స్థలాన్ని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎండి యాకూబ్(ప్రభుత్వ ఉద్యోగి) ఎం డి.పకీర్(ప్రభుత్వ పోస్టల్ శాఖ ఉద్యోగి) ఎండీ ఇబ్రహీం, ఎండీ అబ్బాస్ అనే వ్యక్తులు గ్రామపంచాయతీ అను మతి లేకుండా బందెల దొడ్డి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న క్రమంలో వడ్లకొండ గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం బందెల దొడ్డి స్థలం గ్రామపంచాయతీ కార్యాలయానికి చెందిందని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. బందెల దొడ్డి ఇంటి నెంబర్.2/23/2కు సంబంధించిందని ఈ స్థలాన్ని ఆక్రమించిన వారిపై పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 97(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు గ్రామపంచాయతీ కార్యాలయం వడ్లకొండ సిబ్బంది హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.



వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

ముఖ్యమంత్రి సహాయ నిధికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక నెల వేతనం విరాళం ప్రకటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి తన వంతు సాయంగా ఒక నెల వేతనం రూ.2,75,000 సీఎం రిలీఫ్‌ఫండ్‌కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందుకే తన వంతుగా నెల జీతం విరాళం ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



'సామల'కు సర్వేపల్లి జీవిత సాఫల్య పురస్కారం

నవతెలంగాణ కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతీయ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి హైదరాబాదులో ఆదివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందు కున్నారు. మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సర స్వతి పరిషత్ హాల్‌లో ఆదివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో సినీ హీరో కిరణ్, మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి చేతులమీదుగా డాక్టర్ శశిధర్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, సామాజిక రంగాలలో తాను చేస్తున్న సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన మనం ఫౌండేషన్ చైర్మన్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు



ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు అన్నారు. గత కొన్ని రోజులుగా ఎన్‌హెచ్-563పై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండగా ప్రమాదాల నివారణ కోసం సోమవారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ నుంచి రాయపర్తి మండలం కిష్టాపూర్ క్రాస్‌రోడ్ వరకు, ఎక్కడెక్కడ రోడ్డు మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ఉన్నందున, వర్షాల వల్ల రోడ్డు ఎక్కడ గుంతలు పడేలా ఉన్నాయని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, టిటిఐసి ఐటీ శ్రీనివాసరావు, వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్, రాయపర్తి ఎస్ఐ కే శ్రవణ్‌కుమార్ ఎన్‌హెచ్ఏఐ ఎఈ మదన్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-నెక్కొండ

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన చంద్రుగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కనకం పున్నం చందర్, చంద్రుగొండకు చెందిన ఖానాపురం కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ పసుల మేనకను నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌లో వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్ది అభివద్ధి చేయడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, నాయకులు కొంగర సూర్యారావు, ప్రముఖ కవి మందుల పరమాత్మ, ఎమ్మార్పీఎస్టీఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు తడుగుల జనార్ధన్, మనుబోతుల మల్లయ్య, కనకం కష్ణ తదితరులు పాల్గొన్నారు .



కొనసాగుతున్న పంట ముంపు ప్రాంతాల సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా వర దలకు ముంపుకు గురైన పంట ప్రాంతాలను వ్యవసాయ అధి.కారులు ము మ్మరంగా సర్వే చేస్తున్నారు. సోమ వారం రాఘవపట్నం ప్రాంతంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం దాదాసింగ్ విస్తతంగా సర్వే నిర్వహించారు. నాగపట్నం సమీప ప్రాంతాల్లో ముంపుకు గురై ఇసుక మేటలు వేసిన పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి వారు సాగు చేస్తున్న పంట వివరాలను పెట్టుబడి వివరాలను సమగ్రంగా సేకరించారు. ఇంకా సర్వే వర్తించని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.



రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

పొంచి ఉన్న ప్రమాదం..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని కోనాపురం-ఉప్పరపల్లి గ్రామాల రోడ్డు మార్గం పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్సుర్ వల్ల ప్రమాదం పొంచి ఉంది. చెన్నారావుపేట నుండి వయా కోనాపురం నుంచి మచ్చాపురం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు విస్తరణ కు ముందు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ రోడ్డుకు ఎత్తులోనే వున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు ఎత్తుకు పెరగడంతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పక్కకు జరపకపకుండా వదిలేశారు. దీని వల్ల రోడ్డుపై వివిధ వాహనాలపై వెళ్తున్న చోదకులకు ప్రమాదాలు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని పలువురు వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ట్రాన్స్ ఫార్మర్స్‌ను ఎత్తుకు పెంచి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



తరాలు మారినా..మారని 'లవ్వాలా' తలరాతలు

రోడ్డు లేక అడవిలో బురదల్లో నుంచి ప్రయాణం

ఎన్నికలప్పుడే రాజకీయ నాయకులకు గుర్తుకొస్తాం

హామీలు ఇస్తున్నారనే తప్పా...ఆచనణలో శూన్యం

మా బతుకులు మారెదన్నడో..?

లవ్వాలా గ్రామస్తులు కన్నీటి ధీనగాథ



నవతెలంగాణ-తాడ్వాయి

తరాలు మారుతున్నా.. మా తలరాతలు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లవ్వాలా గ్రామస్తులు. ఎన్నికలప్పుడే రాజకీయ నాయకులకు మేము గుర్తుకొస్తాం... కల్లబొల్లి మాటలు, అమలు కానీ హామీలు ఇచ్చి కాలం దీస్తున్నారు తప్పా మా తిప్పలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలో గల 'లవ్వాలా' గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులకు నేటికీ రోడ్డు మార్గం లేక వర్షాకాలం అయితే బురదల్లోంచి నడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాతల, ముత్తాతలు, తండ్రుల నుండి ఇక్కడే నివసిస్తున్నా మమ్మల్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు అధికారులు రోడ్డును కొలతలు కొలుచుకున్నారని, వారి తర్వాత అటవీశాఖ అధికారులు కూడా కొలతలు కొలిచి వెళ్లిపోయారని, కానీ ఆచరణలో మాత్రం శూన్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు రోడ్డు వేయిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచి ఇప్పటి వరకు తమ సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోడ్డు మంజూరైనప్పటికీ ఫారెస్టు అధికారుల ఆంక్షలతో నిలిచిపోయిందని, ఎన్నికలప్పుడు కనిపించిన నాయకులు జాడలేకుండా పోయారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. మళ్లీ ఓట్ల కోసం వచ్చినప్పుడు నాయకులకు తగిన బుద్ధి చెబుతామని ఆగ్రహిస్తున్నారు. రాత్రివేళ లవ్వాల స్టేజి వద్ద దిగి 4కిలోమీటర్లు నడుచుకుంటా పోవాలంటే ఆ బురద, రాళ్ల నుండి ఇండ్లకు పోవాలంటే భయమేస్తుంది అని వారు వాపోయారు. ప్రభుత్వం అధికారులు స్పందించి రోడ్డు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి టి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుగులోని ఆ పార్టీ కార్యాల యంలో ములుగు మండల కమిటీ సమావేశం కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో ములుగు జిల్లాలో పత్తి, మిర్చి నారు మడులు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, వెంటనే ప్రభుత్వం నష్టపోయిన పంటలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జిలను ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని, ప్రభుత్వ వెంటనే ములుగు మండలంలోని బొగ్గుల బాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు.



ఏటునాగారం మండలంలోని కొండాయి గ్రామం దగ్గర హై లెవెల్ బ్రిడ్జి గతేడాది వరదల్లో కొట్టకపోతే ఇంతవరకు దానికి ప్రణాళికల రూపొందించలేదని, తాత్కాలికంగా వేసిన ఇనుప వంతెన కూడా దెబ్బతిన్నదని ఆరోపించారు. జిల్లాలో ములుగు, తాడ్వాయి మధ్యల అధిక వర్షాల కారణంగా జనుగలంచ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామాలలో వరదల వల్ల ఇండ్లను సైతం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని, మళ్లీ ఈ ఏడాది వర్షాలు పది రోజుల నుంచి కురుస్తూనే ఉన్నాయన్నారు. రహదారులు లేక అనేక గ్రామాలలో బురదలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ములుగు జిల్లా ఎక్కువ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతంగా ఉన్నదని, ఇలాంటి విపత్కర పరిస్థితులు మళ్లీ వస్తే ప్రజలను ఎలాంటి అప్రమత్తం చేయాలో అనే ప్రణాళిక కూడా నిర్మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికను రూపొందించాలని, నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి, ఎండి గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు, గుండబోయిన రవిగౌడ్, రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, కలువల రవీందర్, రూప్ సింగ్, ధబకట్ల శోభన్, అశోక్ పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

-రోజులు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోని ఈజీఎస్ భవనం

భవనంలో పాముల స్వైర విహారం

-భయాందోళనలో ఉద్యోగులు, సిబ్బంది

నవతెలంగాణ-ఖానాపురం





ఉపాధి హామీ భవనం చిల్లులు పడి భారీ వర్షాలకు ఉరిసి కార్యాలయంలోని విలువైన రికార్డులు తడిసి ముద్ద అవుతున్నాయి. అయితే దీనిపై గతంలో 'నవతెలంగాణ' దినపత్రికలో వార్తాకథనం ప్రచురించగా జిల్లా కలెక్టర్ సత్యశారద స్పందించి భవనాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కానీ రోజులు గడుస్తున్నా ఉపాధి హామీ పథకం భవనం మరమ్మత్తులకు నోచుకోలేదు. ఇది ఇలా ఉండగా భవనంలో పదుల సంఖ్యలో పాములు ఎదురు కావడంతో ఉద్యోగులు, సిబ్బంది భయాందోళన గురవుతున్నారు. ఓ పక్క కురుస్తున్న భవనం బెడద, మరోపక్క పాముల స్వైర విహారంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ల దీస్తున్నారు. సోమవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన ఉపాధి హామీ సిబ్బంది కార్యాలయంలో పాములను చూసి భయకంపితులయ్యారు. పాములు కార్యాలయంలోకి వెళ్లగా ఉద్యోగులు పనులు చేయలేక పోయారు. దీంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నట్టు సమాచారం. కార్యాలయం చుట్టూ అపరిశుభ్రతతో పాటు, పిచ్చి మొక్కలు భారీగా ఉండటంతో పాములు స్వైర విహారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ సిబ్బందిని ప్రశాంతత వాతావరణంలో పని చేపించే తీరులో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమయపాలన పాటించని బీసీ హాస్టల్ వార్డెన్లు

బినామీలతో పనులు చేయిస్తున్న ఉద్యోగులు

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

జిల్లాలోని బీసీ హాస్టల్ వార్డెన్లు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మండి పడ్డారు. సోమవారం వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టల్ వార్డెన్లు, వర్కర్లపై అధికారులతో కుమ్మక్కై విధులకు హాజరు కాకుండా బినామీలను పెట్టుకుని జీతాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వార్డెన్లు వర్కర్లు విధులకు హాజరు కాకుండా బయట రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇతర పనులు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర విడి తగిన విచారణ జరిపి వార్డెన్లు వర్కర్లు విధులకు సమయ పాలనకు అనుగుణంగా హాజరయ్యేలా చూడాలని, లేనియెడల వారిని తక్షణమే ఉద్యోగం నుండి తొలగించి ఇతరులకు కేటాయించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలన్నారు. హాస్టల్‌లో ఇన్‌చార్జిలను కాకుండా రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



ఎస్టీ కళాశాల వసతి గృహానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఎస్టీ కళాశాల వసతి గృహానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకష్ణ కోరారు. సోమవారం ఎంపీడీవో శ్రీనివాస రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాజు పేట గ్రామ శివారులోని గిరిజన సంక్షేమ కళాశాలలో 140మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వివిధ ప్రాంతాల నుండి కళాశాల వసతి గహంలో చేరారన్నారు. ప్రధాన రహదారి వరకు పక్కా రోడ్డు లేనందున బురదమయంగా మారి నడువలేని స్థితిలో విద్యార్థులు ఇక్కట్లకు గురైతున్నారన్నారు. హాస్టల్‌కు సామాగ్రి తరలించే క్రమంలో వాహనాలు బురదలో దిగబడి విద్యార్థులకు ఇబ్బంది ఎదుర్కుంటున్నారని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి ఎస్టీ కళాశాల హాస్టల్‌కు సీసీ రోడ్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, రఘుపతి, ప్రశాంత్, శివ, మల్లికార్జున్, సంపత్, హరిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



వన సంరక్షణకు సత్వర సంరక్షణ చర్యలు చేపట్టాలి

జనవిజ్ఞాన వేదిక

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రభుత్వ అటవీ శాఖలో పడిపోయిన చెట్లను లెక్కిస్తూ, వాటి సంరక్షణకు కావాల్సిన సత్వర సంరక్షణ చర్యలు చేపట్టాలని జనవిజ్ఞాన వేదిక బందం అభిప్రాయపడింది. సోమవారం జన విజ్ఞాన వేదిక బంద సభ్యులు మేడారం తాడువాయి అడవి విధ్వంసంపై జనవిజ్ఞాన వేదిక శాస్త్రీయ అధ్యయనం చేపట్టింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక పర్యావరణ సబ్ కమిటీ బందం శాస్త్రీయ నిర్ధారణ కోసం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. వారి వివరాల ప్రకారం.. మేడారం దారి గుండా కొండేటి వాగు నుండి కొండపర్తి గ్రామం వరకు ఆగస్టు 31న వీచిన గాలుల వల్ల సుమారు 100 నుండి 150 హెక్టార్లలో 60 వేలకు పైగా వక్షాలు నేలకొరిగాయని తెలిపారు. ఇందుకు కారణం తక్కువ లోతులో విస్తరించిన దట్టమైన అడవిలో, వందల సంవత్సరాల వయసు గల మహావక్షాలు విస్తరించిన వాటి కొమ్మల వల్ల ఉదత గాలి, వాన నీటి బరువుకు ఊగి కూకటి వేళ్లతో సహా నేలకొరిగాయని వివరించారు. ఈ ప్రాంతంలో కేంద్ర వాతావరణ శాఖ తమ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పి ఇలాంటి ప్రకతి వైపరీత్యాలను ముందే శాస్త్రీయంగా అంచనా వేసి తగు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పురుషోత్తం,ధర్మ ప్రకాష్, శ్రీనివాస్,నాగేశ్వర్ రావు, సాజిత్ తదితరులు పర్యవేక్షించారు.



జంపన్న వాగుకు మళ్లీ వరద పోటు

ఎగువ నుంచి ఉదత ప్రవాహం

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తం

నవతెలంగాణ-తాడ్వాయి

తుఫాను దాటికి విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని మేడారం జంపన్న వాగుకు మళ్లీ వరద పోటు గురైంది. గత నాలుగు రోజుల క్రితం వర్షాలు కొద్దిగా శాంతించగా జంపన్న వాగు మామూలు స్థితికి మారింది. మళ్లీ విస్తారంగా వర్షాలు కురవడంతో సోమవారం జంపన్న వాగు ఉధతంగా ప్రవహిస్తుంది. ఎల్బాక చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు లెవెల్ బ్రిడ్జిపై జంపన్న వాగు పొంగిపొర్లుతుంది. దీంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఎల్బాకా, పడిగాపురం గ్రామాలు చింతల్ నుండి రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి జంపన్న వాగును పరిశీలించి భారీకేట్లను ఏర్పాటు చేశారు. చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగుపై ఎవరూ దాటకూడదని సూచనలు చేశారు. తొమ్మిది రోజులు కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీలో ప్రజాజీవనం అతలాకుతలంగా మారింది. మండలంలో మండలతోగు, జలగలంచలు వాగు కోతకు గురైంది. అధికారులు, జాతీయ రహదారిని మేడారం వయా మీదిగా మళ్లించారు. స్థానిక పోలీసులు అడవిలో ఎక్కడ చెట్లు పడ్డ వెంటనే తొలగించి రహదారులకు ఇబ్బందులేకుండా నిరంతరం శ్రమిస్తున్నారు.



కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత

నవతెలంగాణ-వాజేడు

దారితప్పి ఓ వద్ధురాలు వాజేడు మండలం జగన్నాధపురం గ్రామానికి చేరుకోని వర్షానికి తడిచి ఓ పాకలో కూర్చొని వణుకుతూ ఉండంగా గ్రామస్తులు ఈ విషయాన్ని వాజేడు ఎస్సై రుద్రారం హరీష్ తెలపగా ఎస్సై వద్ధురాలు దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కొనిగా ఆమె అబ్బు మహాలక్ష్మి (70) కొత్తగూడెం జిల్లా అల్లపల్లి గ్రామం నుండి వచ్చానని తెలపడంతో ఆమెను వాళ్ల బంధువులను పిలిపించి వాళ్లకి అప్పచెప్పారు. గతంలో సైతం ఒక యువకుడు మానసికంగా క్రుంగి పోయి వేరే జిల్లా నుండి మండలానికి వచ్చి పురుగు మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడగా అర్ధరాత్రి సమాచారం తెలుసుకొని, వెంటనే యువకుడి స్వయంగా హాస్పిటల్‌కి తరలించి ప్రాణాలు కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



జిల్లాకు మత్స్యశాఖ అధికారిని నియమించాలి

మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంకను కలిసిన డిఎఫ్సిఎస్ చైర్మన్ సాదు రఘు

నవతెలంగాణ-ములుగు

జిల్లా మత్స్యశాఖ అధికారిని నియమించాలని మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక అలాను డిఎఫ్సిఎస్ చైర్మన్ సాదు రఘు సోమవారం హైదరాబాదులో మత్స్య శాఖ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యల గురించి మహిళా సొసైటీలు, మత్స్య పారిశ్రామిక నూతన సొసైటీలు కొత్త సభ్యత్వ, ఉచిత చేప పిల్లల పంపిణీ చెరువుల దగ్గర మత్స్యకారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి మత్స్యశాఖ కమిషనర్‌కు వివరించారు. ములుగు జిల్లాలో 30మంది చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా 2017నుండి పెండింగ్‌లో ఉన్నాయని, అవి కూడా చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన మహిళపై కేసు నమోదు

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం ఆస్పత్రిలో పేషంట్ కేర్ విభాగంలో పని చేస్తున్న సుమలత అనే మహిళపై అదే విభాగానికి యూనియన్ లీడర్ వ్యవహరిస్తున్న అలకుంట్ల రాజమ్మ దాడి చేసిందని పోలీసులు తెలిపారు. అందరూ చూస్తుండగానే సుమలతను గొలుసులతో కట్టేసి దాడికి పాల్పడినట్టు పేర్కొన్నారు. ఎంజీ ఎంలో ఉద్యోగం ఇప్పించినందుకుగాను తనకు మాముులు ఇవ్వాలని దాడి చేసిందని, సుమలతకు చెందిన సెల్‌ఫోన్ సైతం పగులగొట్టిందన్నారు. బాధిత మహిళ మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం రాజమ్మపై కేసు నమోదు చేసినట్టు మట్టెవాడ పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

భగత్‌సింగ్‌నగర్ కాలనీవాసులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీవర్షాలతో అతలా కుతలం అవుతున్న నగరంలోని 2వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ కాలనీలో సోమవారం సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి గుడిసెవాసులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, సైడ్‌కాలువలు లేక స్థానికులు అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలుగడుస్తున్నా వరంగల్ నగరంలో ఉన్నటువంటి స్లమ్‌ఏరియాలపై ప్రత్యేక దృష్టికేంద్రీకరించడం లేదన్నారు. మౌలిక సదుపాయాలు లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీ, మురికి కాలువలను నిర్మించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మంద మల్లేశం, సీపీఐ(ఎం) నార్త్ ఏరియా కమిటీ కన్వీనర్ గాద రమేష్, దాసరి నరేష్, కనకం సదానందం, జనగాం చెట్టుపిల్ల అమృత, మండల అనిత, అరిగేల రాజరాజేశ్వరి, దేవి, భోగి, స్వప్న, అల్లికల నమోదు లక్ష్మి, కడవెండి లలిత, భుజగుల సుశీల, చెంగిలి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌కాలనీ బ్రిడ్జిపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం



నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56వ డివిజన్‌లోని జవహర్‌కాలనీ నాలా మీద పునర్ నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఇంకా అందుబాటులోకి రాలేదు. గత ఏడాది జూలైలో కురిసిన వర్షాలకు బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో నవంబర్‌లో పునర్‌నిర్మాణానికి పనులు ప్రారంభించినా ఇప్పటివరకు బ్రిడ్జి అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి మీది నుండి అటుగా వెళ్లవలసిన పలుకాలనీల ప్రజలు వడ్డేపల్లిచర్చి సర్కిల్ నుండి పరిమళ కాలనీ మీదుగా తిరిగి వెళుతున్నారు. దీని వల్ల చర్చిసర్కిల్‌లో ఉదయం, సాయంత్రం పాఠశాల వేళల్లో, పాఠశాలల బస్సులు, ఇసుకలారీల వల్ల రద్దీ ఏర్పడి కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లి వచ్చే ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బ్రిడ్జిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారు లకు సక్రమంగా పంపిణీ చేయా లని తహశీల్దార్ కల్వల సత్యనా రాయణ అన్నారు. సోమవారం రేషన్‌డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రభావతి, ఎంఆర్ఐ శర త్‌కుమార్, ఆర్ఐ రమేష్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు, జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ సామల మల్లయ్య రఘుసాల బాపూరావు, కాంబత్తుల ప్రకా శం, ముక్క కృష్ణమూర్తి, రాజకొమురయ్య మల్లయ్య అశోక్, అమరేందర్ రెడ్డి, సుధాకర్, కుమారస్వామి, చరణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారంకు చెందిన చిలకలరమ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, నెక్స్ట్ జనరేషన్ యూత్ సభ్యులు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.27 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మోరే రాజన్న, మోరశీను,కూరాకుల రాజు, గంగాడ సుధాకర్ రెడ్డి, బొడిగె కుమారస్వామి, కోసరి కట్టన్న, కూరాకుల సంతోష్, పోలేపల్లి అశోక్, బోయిన్ లింగన్న, బల్ల రమేష్, పిట్టల సంజీవయ్య, బోయగాని సాంబయ్య, రఘోత్తంరెడ్డి, ముక్క శ్రీధర్, బి.కుమార్, డాక్టర్ సమ్మయ్య పాల్గొన్నారు.

వర్షంతో కూలిన ఇళ్లను పరిశీలించిన ఎంఆర్ఐ



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురుస్తున్న వర్షాలకు గొట్టుముక్కల సరోజన, నడిగోట్టు సాంబయ్య ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో గ్రామ పంచా యతీ కార్యదర్శి రత్నాకర్ ఉన్నతాధికారులకు నివేదిక అందించడంతో ఎంఆర్‌స శరత్‌కుమార్ కూలిన ఇళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులు తాము అద్దె చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.


కనుకుంట్ల సంధ్యారాణికి డాక్టరేట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

కిట్స్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్,హ్యుమానిటీస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కనుకుంట్ల సంధ్యారాణి కాకతీ య విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోకరెడ్డి తెలిపారు. సోమవారం కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోకరెడ్డి మాట్లాడుతూ సంధ్యారాణి పీహెచ్‌డి పరిశోధనల థీసిస్‌ను 'ఎ స్టడి ఆన్ ఎస్టిమేషన్ అఫ్ రిలయబిలిటి ఫర్ స్టాకస్టిక్ (స్ట్రెస్-(స్ట్రెంత్ మోడల్స్' అనే అంశంపై సమర్పించారని తెలిపారు. సంధ్యారాణి కాకతీయ విశ్వవిద్యాలయం,వరంగల్ గణిత శాస్త్ర విభాగం, ప్రొఫెసర్, టి.సుమతి ఉమా మహేశ్వరి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా కొనసాగించారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణిని కిట్స్‌కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్యసభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌అశోకరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్‌రెడ్డి, ఎంఅండ్‌హెచ్, హెడ్ డాక్టర్ శివ శంకర్, పిఎస్‌హెడ్ డాక్టర్ రమేష్‌బాబు, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారిలు అభినందించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

కోల్‌కతాలోని ఆర్‌జీఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఇటీవల పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని హసన్‌పర్తి శాంతి మండల సమాఖ్య డిమాండ్ చేసింది. ఆమెఆత్మకు శాంతిచేకూరాలని కొవ్వొత్తులతో మంగళవారం నివాళులర్పించారు. మండలకేంద్రంలోని సంస్కృతివిహార్‌లోని మండల సమాఖ్య కార్యాల యంలో జరిగిన శాంతిమండల సమాఖ్య 20వ వార్షిక మహాసభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డిఆర్డీఏ ఏపీడీ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతీ ఇంట్లో మహిళలను లింగవివక్షత లేకుండా పెంచాలన్నారు. అదే క్రమంలో మహిళలు ఆర్థికంగా ఎదిగి, వ్యాపార,రాజకీయ రంగాలలో ముందుండాలని చూచించారు. ఈ సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు రమ్య,కార్యదర్శి అనిఫా, కోశాధికారి మాధవి, డీపీఎంలు మర్రి దాసు, మూల అనిల్,జన్ను ప్రకాష్,శ్రీకాంత్, ఏపీఎం ప్రభాక ర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు దుర్గం అనురాధ,దాసరి అరుణ,సదానందం, అకౌంటెంట్ సభిత,గ్రామైక్య సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడుగుకో గుంత... ప్రయాణం సాగేదెలా..!



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లె గ్రామం నుండి కటాక్షపూర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో గుంతల మయంగా మారింది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం, ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరుచేరి వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన బీటీరోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రజాధనం వృథా అయిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్య తీసుకుని, రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

'కాళోజీ' ఆలోచనలు నేటితరానికి స్ఫూర్తిదాయకం





ఘనంగా కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు







నవతెలంగాణ-నయీంనగర్

కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు.కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద వారి విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీనారాయణరావు రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కాళోజీ రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక దినోత్సవంగా ప్రకటించడంతో సముచిత స్థానంకల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరపున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన అరుదైన వ్యక్తి కాళోజీ అన్నారు. అచ్చమైనమనిషికి నిర్వచనం కాళోజీ కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో ...

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాళోజీ చిత్ర పటానికి పూలమాలవేసి కాళోజీకి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషకు గౌరవాన్ని కలిగించిన మహనీయుడు, ప్రజాకవి కాళోజీ అని అభివర్ణించారు. కార్యక్రమ నిర్వాహకుడు తెలుగు విభాగాధిపతి నందుపట్ల మధు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ తన కవితల ద్వారా తెలంగాణ ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చారన్నారు. ఒక్క సిరాచుక్క ద్వారా లక్ష మెదళ్లకు కదలిక కలిగించారనీ, పుటుక నీది చావు నీది బతుకంతా దేశానిది అంటూ దేశశ్రేయస్సు కోసం బతికిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన జన్మదినం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, డాక్టర్ లక్ష్మీకాంతం, రామా రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సురేష్ బాబు, రాజేశ్వరి, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్య హింసను ప్రశ్నించిన ప్రజా కవి కాళోజి

హనుమకొండ చౌరస్తా : ప్రజాకవి కాలోజి నారాయణరావు 110వ జయంతి రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ కార్యాలయం నక్కలగుట్ట ప్రాంగణంలో జరిగిన కాళోజి జయంతి ఉత్సవంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, డాక్టర్, పులి సారంగపాణి, బాబురావు, మల్లారెడ్డి, కుమారస్వామి, సత్యనారాయణ రావు, చిదంబరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ నైజాంను బెదిరించి స్వతంత్ర భారతదేశంలో కూడా రాజ్య హింసను నిర్బంధాలను ప్రశ్నించిన ప్రజా కవి కాళోజి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. రాజ్యాంగం అమలు చేయడం జరుగుతున్నప్పటికీ ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజలపై నిర్బంధాలు దోపిడీ అణిచివేత వివిధ రూపాల్లో కొనసాగుతుందని ఈనాటి మేధావులు యువతరం సివిల్ సొసైటీ ప్రజాస్వామ్య, బడుగు బలహీనవర్గాల రాజ్యాంగహక్కులను కాపాడడంలో తగిన పాత్ర పో షించాలన్నారు.

మానవత్వమే కాలోజీ కవిత్వం

సుబేదారి : సోమవారం యూనివర్సిటీ ఆర్ సెండ్ సైన్స్ కళాశాలలో ప్రజాకవి కాళోజి 110వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుంకర జ్యోతి మాట్లాడుతూ కాళోజీ కవిత్వం నేటి తరానికి ఆదర్శం అన్నారు. ప్రశ్నించడమే కాళోజీ కవిత్వం లక్ష్యం నడుస్తున్న చరిత్రను కవిత్వంలో నిక్షిప్తం చేసిన ప్రజాకవి నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ మామిడి లింగయ్య ,చింతం ప్రవీణ్ ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

స్థానిక ప్రజాసమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. కాజీపేట వాటర్ ట్యాంక్ వద్ద సోమవారం సీపీఐ(ఎం) కాజీపేట శాఖ మహాసభ గౌని సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ ఈ శాఖ గత మూడేళ్లుగా అనేక రకాల కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిందని అన్నిరకాల పార్టీ పిలుపులను జయప్రదం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. శాఖలోని సభ్యులందరూ పార్టీకి అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నారని అన్నారు. మూడు సంవత్సరాలశాఖ పనితీరును సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ పోరాటక్రమాన్ని రూపొందించిశాఖ నూ తన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాబోవుకాలంలో డ్రైనేజీ సమస్యలు, నీటిసమస్యలు, రైతు రుణమాఫీ, మహిళా సమస్యలు, విద్యరంగా, యువజనరంగా సమస్యలపై అధ్యయనం చేసి పోరా టాల ద్వారా ప్రజలకు ఫలితం అందేవిధంగాశాఖ కృ షిచేయాలని పిలుపునిచ్చారు. శాఖచేసే అన్ని రకాల పోరాటాలకు సీపీఐ(ఎం)మండల, జిల్లాకమిటీ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. శాఖ సభ్యులందరూ నూతనకమిటీ కార్యదర్శిగా బొల్లెపోగు ఇందిరను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈశాఖ సమావేశా నికిశాఖ సభ్యులు జి.అనిత, సిహెచ్.శనిగరపు నాగ రాజు, ఇందిరా, మైదంశీను,గౌనిసాంబయ్య, మండ లకమిటీ సభ్యులు ఓరుగంటిసాంబయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, ఇతర అధికారులు వినతులను స్వీకరించారు. ప్రజల నుండి 92 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ-సుబేదారి

నేడు మంగళవారం ఉదయం10 గంటల కు శాయంపేట్ జంక్షన్, హంటర్ రోడ్, హనుమకొండ లో గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహము వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించబడును. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, కులాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పాలతో నివాళులు అర్పించి కార్యక్ర మం విజయవంతం చేయగలరని కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

పట్టాపాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ అమలు చేయాలి

- తహశీల్దార్ కార్యాలయం సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ-ఐనవోలు

పట్టాపాస్ పుస్తకం ఆధారంగా రుణమాఫీ అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేని ఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్‌కార్డుకు రుణమాఫీకి లింకుపెట్టి ఇప్పుడు కుటుంబానికి రుణమాఫీ చేస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని లింగయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేషన్ కార్డుకాకుండా పట్టా పాస్ బుక్కును పరిగణలోకి తీసుకుని ఆ బుక్‌పై రూ.2లక్షలలోపు అప్పు ఉంటే మొత్తం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పెట్టుబడి సహాయం కోసం రైతు భరోసా సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని, యాసింగి పంటకు మాత్రమే ఇచ్చి వానకాల పంటకు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రైతురుణ మాఫీ, రైతుభరోసా అమలుచేయాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, గుండె కారి మహేందర్‌లు మాట్లాడిన అనంతరం డిప్యూటీ తహశీల్దార్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం రైతు వేదికలో ఏవోని కలిసి రైతులను బ్యాంకు, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వెంటనే రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేయాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడిగ నాగరాజు, గుండెకారి బాబురావు, దీకొండ ఉప్పలయ్య, కొంకాల కవిత, గోపాల్‌రావు, చిన్న మహేందర్, ఎన్.శ్రీధర్, రాజిరెడ్డి, వజ్జి మోహన్ రావు, మైవెళ్లి రాజేందర్, బిక్షపతి, కిషన్‌రావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు ఆర్యవైశ్య సంఘం సన్మానం



నవతెలంగాణ-వేలేరు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వేలేరు జెడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం జి.రాజన్నను మండల ఆర్యవైశ్య సంఘం వేలేరులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టి.పురుషోత్తం, గౌరిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గౌరిశెట్టి రాజన్న ఆర్యవైశ్యులందరికీ గర్వకారణమన్నారు. అవార్డుగ్రహీత జి.రాజన్న మాట్లా డుతూ ఈ అవార్డుతో ఇంకా బాధ్యత పెరిగిందని పాఠశాల, విద్యార్థుల అభి వృద్ధే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు మాడిశెట్టి సంపత్ కుమార్, దొడ్డకుమారస్వామి ఈశ్వరయ్య, ముక్తేశ్వర్, పబ్బరాజు వరేలి, ద్రాక్షపల్లి రాజు, ఉపాధ్యాయులు అడ్డగుడి జ్ఞానేశ్వర్,అయితరాజశేఖర్, అయిత రవీందర్, మాడిశెట్టి రవీందర్, మాడిశెట్టి వేణు, మాడిశెట్టి శ్రీనివాస్, ఎర్రం శెట్టి భరత్ కుమార్, పల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

- ఆర్‌ఎంపీ, పీఎంపీ వ్యవస్థను రద్దు చేయాలి
- కలెక్టర్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం



నవతెలంగాణ-సుబేదారి

ప్రజలను దోసుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థను రద్దు చేయాలని కలెక్టర్‌కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, కమిటీ సభ్యులు మాటూరు సతీష్ , హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలికేవిధంగా పేషంట్లను పంపుతూ కమిషన్లు దండుకుంటున్న ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టానుసారంగా ఓపీ ఫీజులను పెంచుకుంటూ సాయంత్రంఅదనంగా రెట్టింపు స్థాయి ఓపీ వసూలు చేస్తూ అవసరం లేకున్నా పరీక్షలు, స్కానింగ్‌లు రాస్తూ, హాస్పిటల్ ఆవరణంలోనే సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ, ఆపరేషన్, అడ్మిషన్ల, అడ్వాన్సుల పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు.నివాస భవనాల్లో కనీస నిబంధనలు లేని భవనాల్లో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రైవేటు హాస్పిటల్స్ దోపిడికి వత్తాసు పలికేలా రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తూ కమిషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు.

తహశీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛభారత్



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన కార్యాలయం బోర్డు కనిపించకుండా చెట్లు పెరగగా, ఇటీవల తహశీల్దార్‌గా కల్వల సత్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టి కార్యాలయాన్ని ప్రక్షాళన చేశారు. జీపీ మల్టీపర్పస్ సిబ్బందితో కార్యాలయం ముందు పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్లను చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవని, ప్రభుత్వ కార్యాలయాలకు పని నిమిత్తం వచ్చే రైతులకు, ప్రజలకు కార్యాలయాలు ఆహ్లాదకర వాతావరణంలో కనిపించేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐశరత్ కుమార్, కార్యదర్శి మడికొండ రత్నాకర్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మోడల్ స్కూల్‌ను మంత్రి సందర్శన



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు సూచించారు. సోమవారం కాటారం మండలంలోని గంగారం మోడల్ స్కూల్ సబ్ కలెక్టర్ మయాంకొసింగ్‌తో కలిసి అకస్మాత్తుగా సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు సంబంధించిన పలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, అలాగే మెను ప్రకారం నాణ్య మైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలకు సంబంధించిన ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగ్గా తీర్చిదిద్దేలా కృషి చేస్తుందని అన్నారు.



'కృష్ణమూర్తి' మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు : మంత్రి డి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ గుడాల కష్ణమూర్తి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మంత్రి డి శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవల చనిపోయిన ఆయన కుటుంబాన్ని ఆదివారం రాత్రి మండల కేంద్రంలో ఆయన స్వగ్రామానికి వెళ్లి పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేవస్థానం చైర్మన్‌గా మహదేవపూర్ సర్పంచ్‌గా ప్రజలకు అనేక సేవలు చేశారని అన్నారు. అంతకుముందు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహదేవపూర్ తాజా మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. మంత్రి వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఉన్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సింగల్ విండో చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, యూత్ మండల అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీపీ రాణిబాయ్, సీనియర్ నాయకులు వామన్‌రావు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



గ్రామం పెద్దదిక్కును కోల్పోయింది

'గుడాల' సంతాప సభలో వక్తలు

నవతెలంగాణ-మహదేవపూర్

సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మరణంతో గ్రామం పెద్దదిక్కును కోల్పోయిందని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సంతాప సభలో వక్తలు పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ నాయకునిగా, వాసవి క్లబ్ గవర్నర్గా, ఆర్యవైశ్య వాసవి సంఘాల నాయకునిగా, ధర్మజాదరణ జిల్లా అధ్యక్షుడిగా, కాళేశ్వరంలో వాసవి అన్నదాన సత్రం అధ్యక్షునిగా, సరస్వతి శిశుమందిర్ అధ్యక్షుడిగా, రామాలయం నిర్మాణ కమిటీ సభ్యునిగా మహాదేవపూర్ గ్రామ మాజీ సర్పంచ్‌గా, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్‌గా సుమారు 50ఏండ్ల పాటు మరణించే వరకు సేవలందించారని ఆయన సేవల్ని కొనియాడారు. అన్ని కార్యక్రమాలలో గుడాల కష్ణమూర్తి చురుకుగా పాల్గొనేవారని, అందరిని కలుపుకునేవారని అన్నారు. గుడాల కృష్ణమూర్తి సహచరుడు సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎనమంద్ర వామన్‌రావు అధ్యక్షత వహించగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి, సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, సీనియర్ సిటిజన్ సిరిపురం రాజేశ్వరరావు, అంకన్న, అడప రాజయ్య బి రామారావు, సట్ల సత్యనారాయణ, పుర ప్రముఖులు ఆయన మిత్ర బందం ఆన్కారి ప్రభాకర్, ఎండీ బాబొద్దీన్, జాడిగట్టయ్య, ప్రవీణ్, పోత రమేష్, జనగామ పోచం తదితరులు పాల్గొన్నారు.



ప్రజల మన్నలను పొందాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం భూపాలపల్లి మెయిన్ రోడ్ మంజూర్‌నగర్‌లో ఐడీఓబీ భూపాలపల్లి బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోజు రోజుకు బ్యాంకుల ద్వారా లావా దేవీలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల సౌకార్యార్థం 112వ బ్యాంక్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వివిధ రకాల సేవల కోసం బ్యాంకుకు వచ్చే ప్రజలను అతిథిలుగా భావించి మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వివిధ రంగాలకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ సీఈఎం సిద్దయ్య, ఐడీఓబీ జోనల్ సీజీఎం శరత్‌కామత్, జోనల్ డిప్యూటీ .జీఎం వాసుదేవన్, రీజినల్ మేనేజర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ జాటోత్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జయశంకర్ జిల్లాకు పతకాలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రస్థాయి కరాటే కుంగ్‌ఫు ఛాంపియన్షిప్ 2024 పోటీలు బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం రాజేంద్రప్రసాద్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్-2024 పోటీలు నిర్వహించారు. ఇందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి పతకాలు వరించాయి. షావలీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్(మాదాసి) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కటాస్ విభాగంలో ఎం విధిష దేవి, టి హరిణి బంగారు పతకాలు, శ్రీనిత్య, శ్రీవైష్ణవి వెండి పతకాలు, సహితి, మదీహ ఆనం, నితిన్ రజిత పతకాలు, స్పారింగ్ విభాగంలో ఎం విధ్విన్, ఆరాధ్య బంగారు పతకాలు, శ్రీవైష్ణవి వెండి, శ్రీనిత్య, మదీహ ఆనం రజిత పతకాలు వెపన్ కటాస్‌లో శ్రీనిత్య బంగారు, నితిన్, హరిణి వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ గోసిక అశోక్‌ను సీనియర్ మాస్టర్‌లు పులిపాక మోహన్, సంతోష్, రవి, నాగలక్ష్మి ప్రత్యేకంగా అభినందించి పతకాలు అందజేసినట్లు మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

తడి ఆరక... అరక సాగక...

-ముందుకు సాగని వ్యవసాయ పనులు -ఆందోళనలో రైతులు



దీంతో ఏంచేయాలో తోచక రైతులు దిగాలు చెందు తున్న పరిస్థితి నెలకొంది.

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు ఆయా గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. తడి ఆరక పోవడంతో అరక సాగడం లేదు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో 9851మంది రైతులు ఉండగా 22,500వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 15,500, పత్తి 3000వేల ఎకరాల్లో, మిర్చి 2500, వివిధ రకాల పంటలు 1500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి పంటలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో అటు అరక సాగడం లేదు. విత్తనం నాటిన నుంచి అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో నేల తడి ఆరడం లేదు. గడ్డి పెరిగింది. తేమ శాతం అధికంగా ఉండడంవల్ల కొన్ని చోట్ల మొక్కలు రంగులు మారుతున్నాయి. కొందరు గడ్డి మందుతో పిచకారి చేస్తుండగా.. మరికొందరు కూలీలను పెట్టి తొలగిస్తున్నారు. ప్రస్తుతం పది మంది కూలీలు కులుపు తీయాల్సి ఉండగా.. అదే పనిని 20 మంది వరకు చేస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రస్తుతం ఒక్కో ఎకరానికి పెరిగిన గడ్డిని చూసి కూలీలు ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు గుత్తగా అడుగుతున్నారు.

కలుపు తీతకు అధిక ఖర్చు : సమ్మయ్య, రైతు

వరుసగా కురిసిన వానలతో పత్తి పంటలో గడ్డి అధికమైంది. దీంతో కూలీలు ఎక్కువ డబ్బులు అడుడుతున్నారు. రోజువారి కూలీగా రమ్మంటే రావడం లేదు. ఎకరానికి రూ. 8వేల నుంచి రూ.10వేల వరకు గుత్తకు ఇవ్వాల్సి వస్తుంది.

వరద పరిస్థితులను పర్యవేక్షించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ యంత్రాంగం లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. సోమవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయం నుంచి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇరిగేషన్ అధికారులతో భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వాతావరణశాఖ సూచన మేరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నదని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను పర్యవేక్షించాలని అన్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేసారని అభినందించారు. వర్షాలు పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగించాలని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరానికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలకు చెరువులు అలుగులు పోస్తున్నాయని, చెరువుల పటిష్టతకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

గణప సముద్రం చెరువు

నీటిమట్టం @ 29 ఫీట్లు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నీటిమట్టం సోమవారం నాటికి 29 ఫీట్లకు చేరుకుంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పలు చెరువులు, కుంటలు మత్తడి పడుతుండడంతో ఆ నీటి ప్రవాహం మొత్తం గణపసముద్రం చెరువులోకి చేరుతోంది. ఈ క్రమంలో గణపసముద్రం చెరువు 30ఫీట్లకు నీరు చేరితే మత్తడి పడుతుంది. కాగా బుద్ధారం వంగపల్లివాని చెరువు, భాగర్తిపేట చెరువు మత్తడి పడుతుండడంతో ఆ నీటి ప్రవాహం మొత్తం ఘనప సముద్రం చెరువులో కలుస్తోంది. మరో ఫీటు నీరు చేరితే మత్తడి పడే అవకాశం ఉంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

వరుసగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ రవికుమార్‌తో కలిసి మండలంలోని వళ్లెంకుంట గ్రామంలోని నిండుకుండలా ఉన్న ఊరచెరువును పరిశీలించారు. చెరువు నీటిమట్టం పెరిగితే పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తంగా చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ అధికారులను ఆదేశం చారు. ప్రజలు చెరువు పరిసరాల్లోకి వెళ్లకుండా సహాయక చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్‌కి భారీగా వరద

ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 3,51,970 క్యూసెక్కులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డలక్ష్మీబ్యారేజీకి భారీగా వరద వస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరం ప్రాణహిత, గోదావరి నదులు ఉప్పొంగి 8.650 మీటర్లకు ప్రవహిస్తున్నది. దీంతో సోమవారం 3,51,970 క్యూసెక్కుల వరద రాగా, బ్యారేజీ మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం సరస్వతి బ్యారేజ్‌కి వచ్చిన నిరంతా వచ్చినంత 66గేట్లు ఎత్తివేసి దిగివకు వదులుతున్నారు. వరద తీవ్రతను భారీ నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ప్రవాహ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

మళ్లీ ఉప్పొంగిన చంద్రుపల్లి వాగు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలో భారీ వర్షాల వల్ల చంద్రుపల్లి వాగు ఉప్పొంగి లోలెవల్ వంతెనపై నుంచి వరద నీరు వెళ్తోంది. చుట్టు పక్కల అన్నారం, మద్దులపల్లి, నాగేపల్లి, అన్నారం బ్యారేజ్‌కి వచ్చే టూరిస్టులు ఇటువైపు రాకపోకలు కొనసాగించవద్దని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఏటా వర్షాకాలంలో లో-లెవెల్ బ్రిడ్జి వల్ల గోదావరి విపరీతంగా రావడంతో వాగు ఉప్పొంగి అనేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. కొన్ని సంవత్సరాల నుండి ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పినా మంజూరు చేయడం లేదని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మంత్రి డి శ్రీధర్ బాబు స్పందించి హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఓసీల్లో స్తంభించిన బొగ్గు ఉత్పత్తి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటికే ఓసీ-2,3లలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. ఓసి-2లో రోజుకు 4వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, వారం రోజుల్లో 28 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఓసి-3లో రోజుకు 5వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా రెండు రోజులకు గాను 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. రెండు ఓసీలలో కలిసి రెండు రోజుల్లో మొత్తం 63 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఒక టన్ను బొగ్గు విలువ సగటున రూ.3500 కాగా మొత్తం 63వేల టన్నులకు గాను రూ.22కోట్ల5లక్షల నష్టం వాటిల్లింది. ఇంకా రెండు మూడు రోజుల వర్ష సూచన ఉండడంతో ఇంకా బొగ్గు ఉత్పత్తి స్తంభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.



టీపీసీసీని కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మగాని మహేష్ కుమార్‌గౌడ్ నూతనంగా నియమితులైన విషయం విధితమే. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మహేష్కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, పెద్ద కోమటిపల్లి మాజీ సర్పంచ్ మంద సునిల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు మాట్లా డారు. క్రమశిక్షణతో పార్టీ పట్ల విధేయత చూపుతూ పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు.

తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసిన కాళోజీ సాహిత్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కాళోజీ జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. కాళోజీ సామాన్య నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. గుర్తింపు కావాలని ఏనాడు ఆయన కోరుకోలేదని, జీవితకాలం ఆత్మగౌరవంతో బతికారని అన్నారు. అన్యాయాన్ని ఎదిరించి నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. స్వతంత్ర భారత పోరులోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ పాల్గొని జైలు జీవితం గడిపినట్లు గుర్తు చేశారు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజీనేనని తెలిపారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్ధించి పోరాటం చేశారన్నారు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమని, ఆయన మరణానంతరం పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణరావు అని కొనియాడారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా కాళోజీ జయంతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం కాలోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. కాలోజీ నారాయణరావు చిత్రపటానికి గ్రంథాలయశాఖ గ్రంథ పాలకుడు ఆదిముల్ల మురళీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

మహదేవపూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలోజి నారాయణరావు జయంతిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రసాద్ అధ్యాపకులు అబ్దుల్, గని సదాశివ్, సమ్మయ్య, సదానందం, సంధ్య, శ్వేత, రమాదేవి, శైలజ పిన్నయ్య, పోశయ్య, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్యవం తుల్ని చేశారని కొనియాడారు.





'ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ అన్నారు. సోమవారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాలోజీ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాళోజీ జీవితాంతం తెలంగాణ కోసం పాటుపడినట్టు చెప్పారు. కాళోజి జయంతిని భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, డాక్టర్ మాధవి, రమేష్ ,పరశురాం, మున్నయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో...



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో ప్రజాకవి, నవయుగ వైతాళికుడు, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతిని, తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మాతృభాష గొప్పతనాన్ని కవితలు, పద్యాలు , పాటలు పాడుతూ తేనెలొలుకు తెలుగు తీయదనాన్ని తెలియజేశారని అన్నారు. కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా చైతన్య కవి కాళోజి నారాయణరావు జయంతిని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, తెలుగు భాష ఉపాధ్యాయులు చెన్న గౌతమి, ఏకు రవికుమార్, శ్రీలత పాల్గొన్నారు.

కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని దుబ్బపేట గ్రామపరిధి కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలను స్థానిక తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా ? వంటగది ఎలా ఉంది ? వంట సామాగ్రి, తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ పని చేస్తుందా ? అంటూ తదితర అంశాలపై అరా తీశారు. అనంతరం పాఠశాల, వసతి గహాన్ని విస్తతంగా పరిశీలించారు. తదితర సమస్యల గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జనగామ
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

- కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి ఆయన అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా (49) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అర్జీల గురించి ఆరా తీశారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహశీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి సోమవారం అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణిని తప్పనిసరిగా నిర్వహించాలని, రెవెన్యూ కు చెందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత దరఖాస్తుల రికార్డులను సరిచూసు కోవాలని, అర్జీదారులకు సరిగ్గా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పలు మండలాలకు చెందిన ప్రజలు ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ జయంతి, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. నియోజక వర్గ కేంద్రంలో బ్యాంకు ఆఫ్ బరోడా ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రుణ మాఫీకానీ రైతులందరికీ వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేస్తామని, నేటికీ హామీ పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని పేర్కొన్నారు. స్కేల్ ఆఫ్‌ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. దఫాల వారీగా రుణమాఫీ చేయడంతో రైతులకు నష్టంవాటిల్లుతుందన్నారు.

ఆఖరి దశ రుణమాఫీ రైతులకు నానారకాల ఇబ్బందులకు గురిచేస్తుందని అలివిగాని ఆంక్షలతో ఏకకాలంలో రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, వేల్పుల రాములు, మాదరాజు యాదగిరి, వడ్లకొండ రాజు, కొంతం సోమయ్య, వెంకటమ్మ, నక్క సంపత్, ఎండీ. శం షాద్దీన్, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

12న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 12న ప్రైవేటు రంగంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య సోమవారం తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఫ్లిప్కార్ట్, జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, భారత్ ఫైనాన్స్ ఇంక్లూజన్ లిమిటెడ్ కంపెనీలలో ప్లేస్మెంట్ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్‌లో 50ఖాళీలు ఉన్నాయని, డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టు కొరకు 18 నుంచి 20ఏళ్లలోపు యువతి యువకులు పదో తరగతి పాసై ఉండాలని ఆసక్తి గల యువకులు సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. జ్యోతి ఎంటర్‌ప్రైజెస్ లో వాటర్ ప్యూరిఫై టెక్నీషియన్ కొరకు ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ చదివిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువతి యువకులు ద్విచక్ర వాహనం కలిగి ఉండాలని, భారత్ ఫైనాన్స్ ఇంక్లూజన్ లిమిటెడ్‌లో లోన్ ఆఫీసర్‌గా పని చేసేందుకు డిగ్రీ చదివిన 18 నుంచి 28 ఏళ్ల వయసు ఉన్న వాహనం కలిగి ఉన్న యువతీ యువతకు హాజరు కావాలని సూచించారు. కలెక్టరేట్లోని 2వ అంతస్తులోని 16వ రూమ్ నంబర్లో విద్యార్హత పత్రాలను పరిశీలిస్తామని, మరిన్ని వివరాలకు సీనియర్ అసిస్టెంట్ గీత, ఫోన్ నెంబర్ 7995430401 లో సంప్రదించాలని కోరారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-కొడకండ్ల



10వ తరగతి 1995-96 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు తన స్నేహితురాలు తాటిపాముల ఉమకొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా సోమవారం తోటి విద్యార్థులు రూ.30 వేల ఆర్థిక సాయం ఆమెకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. 1995-96 బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు ఎవరికైనా కుటుంబంలో ఆపదవచ్చినా మిత్రులు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, లింగయ్య, శ్రీనివాస్, వెంకటస్వాములు, సాయిలు పాల్గొన్నారు.

అమ్మ జ్ఞాపకార్థం వైకుంఠరథం విరాళం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పో చన్న పేటలో శ్రీరం శెట్టిరాజమ్మ ఫౌండేషన్ (అమ్మ) జ్ఞాపకార్థం వారి కుమారులు ఉచిత వైకుంఠ రథాన్ని సోమవారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠరథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాల నుకుని రూ.6.50 లక్షలతో వైకుంఠ రథాన్ని గ్రామ ప్రజలకు అందజేశామన్నారు. ప్రజ లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన గ్రామా నికి తన వంతుగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు తన వంతు సహాయ సహకా రాలు అందిస్తానని హామీనిచ్చారు. శ్రీరంశెట్టి రాజమ్మ ఫౌండేషన్ (భర్త) రాము లు, కుమారులు యాదగిరి సార్, రాజు, నాగరాజు ,కూతురులు మేఘమాల కరుణ అల్లుళ్లు వెంకటయ్య సార్, రాజయ్య గట్టు మల్లేశం, చింతపండు అంజయ్య, గుర్రాల రవీందర్ రెడ్డి ,రామిని మదన్మోహన్, కొక్కులకొండబాబు, ఈర్ల శివరాములు, ఆకిరెడ్డి శ్రీధర్, బోడకుంటి మల్లయ్య, మామిడి ఐలయ్య, బాలచందర్, కష్ణ, మామిడి మల్లయ్య, నీల పాపయ్య ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

డబుల్‌బెడ్ రూమ్‌లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని కళ్లెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న నిరుపేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వినయలత కు వివిధ డిమాండ్ తోకూడిన వినతిపత్రం అందజేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ గత కొన్ని ఏళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న నిరుపేదలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే నా అధికారులు స్పందించి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తోటి దేవదానం దుర్గి బాబు హత్య సుల్తానా మేరీ లావణ్య హైమ టి రాకేష్ సుజాత లీలావతి టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటస్ఫూర్తితో భూ పోరాటాలు







- పేదలకు అండగా కమ్యూనిస్టు పార్టీ
- చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు
- ఆకట్టుకున్న పీఎన్ఎం కళారూపాలు









నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో నేడు భూ పోరాటాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్స వాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శౌర్యయాత్రను నిర్వహించారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురిగడ్డ జనగామ గడ్డ అన్నారు. అనేక ప్రజా ఉద్యమాలు ఈ గడ్డ నుండే పురుడు పోసుకున్నాయన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించారన్నారు. ఆనాటి రజాకారుల ఆగడాలకు కమ్యూనిస్టు ఆధ్వర్యంలో ప్రజలు అడ్డుకట్ట వేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రక్తంఒడ్డీ పేదలకు లక్షల ఎకరాల్లో భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు. ఈ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య అమృతం, చాకలి ఐలమ్మ వీరత్వం, కాసం కృష్ణమూర్తి, జాటో తానునాయక్ వీరత్వం ప్రజలను పోరాటాల వైపు నడిపించిందన్నారు. వీరేకాకుండాజనగామ ప్రాంతంలోని మరెందరో కాసం కృష్ణమూర్తి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, ముకుందరెడ్డి, నల్ల నరసింహులు, దడబోయిన నరహరి, రంగసాని గోపాల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి తదితర అనేకమంది పేద ప్రజల కోసం తమ ప్రాణాలు అర్పించాలన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రజాకార్లకు పేదబడుగు బలహీన వర్గాల మధ్య జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించేందుకు కుట్రలు చేస్తుందని ఈ కుట్రను ప్రజలు తిప్పికొడతారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టుల అండాతో ప్రజల అనేక ఉద్యమాలు చేస్తున్నారన్నారు. నాడు నేడు ఎప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందన్నారు.

అనంతరం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులు తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో జరిగిన అనేక సన్నివేశాలను కళా రూపంలో ప్రజల ముందు ఉంచేందుకు ప్రయత్నించారు. వారికథ వారికళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, బి.శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పి.ఉపేందర్, బి.చందు, బొట్ల శ్రీనివాస్, ఎండి.దస్తగిరి, కృష్ణమూర్తి, వెంకటమల్లయ్య, నిత్యనాయక్, కళ్యాని, లలిత, బీరయ్య ధర్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర వక్రీకరించేందుకు కొందరి కుట్ర

దేవరుప్పుల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను వక్రీకరించివారి ప్రయోజనాలను అనుకులంగా చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. రాష్ట్ర సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల17 వరకు జరిగే సాయుధ పోరాట పక్షోత్సవాల్లో భాగంగా నేడు ప్రజానాట్య మండలి కళాకారులతో శౌర్యయాత్ర మండలంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వాళ్ళు మొదటగా కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన షేక్ బందగీ తన వ్యవసాయ భూమిపై విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డిపై కోర్టుకేసు గెలిచి ఇంటికి వస్తుండగా స్వగ్రామంలో దేశ్‌ముఖ్ గుండాలు హతమార్చరు. ఆయన స్మారక స్థూపానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడవెండిగ్రామంలో వాడవాడన డప్పుచప్పుల్లతో కళాకారులు అమరుల త్యాగలను స్మరించారు. అనంతరం గ్రామంలోని దొడ్డి కొమరయ్య స్మారక స్థూపంకు, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అధ్యక్షతన సభను ఏర్పాటు చేయగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ నిజాంనవాబు ఆదేశాల మేరకు రాజకార్లు,దొరల ఆగడాలపై ఎర్ర జెండా పట్టి మొదట తిరుగుబాట పట్టింది ఈ ప్రాంతంలో నే అని అన్నారు . షేక్ బందగీ, దొడ్డి కొమరయ్య, చాకలి అయిలమ్మ, కాసం కృష్ణమూర్తి మరెందరో ఈ గ`డ్డపై ఎర్రజెండాపట్టి తిరుబాటుచేశారని వారి పోరాటపటిమ, చరిత్రను నేటి యువతరం తెలుసుకోని ప్రభుత్వాలను ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ట్యాక్సుల ద్వారా ప్రజల నడ్డి విరస్తుందని ,రాజ్యాంగాన్ని మార్చాలన్నా ఆలోచన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా పోరాటంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా 4 వేల మంది నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందన్నారు. కొందరు పని కట్టుకుని ఎర్రజెండాల పని అయిపోయిందని అంటున్న నాయకులకు ఒక్కటే మాటగా దోపిడీ, దౌర్జన్యం ఉన్నన్ని రోజులు ఎర్రజెండాలు ఉంటాయని అన్నారు .

ఈ నెల 17 వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు సిపిఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యుడు రాజస్థాన్ సికార్ ఎంపీ అమ్రారాం ముఖ్య అతిథిగా పాల్గొంటారని కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .అనంతరం ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంను నాటిక ప్రదర్శన చేపట్టి ప్రజలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం యాదగిరి, గోడిశాల రాములు, సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్ల జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, సిపిఐ నాయకుడు బెజగం ఎల్లయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు వేల్పుల వెంకన్న , ఎంజె వినోద్, బూర్గుల ప్రభాకర్, నాంపల్లి చంద్రమౌళి, పిడమర్తి అశోక్, చింతల విజయ, చాముండేశ్వరి, మానస, హరిత,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు .

రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ విఫలం : ఎర్రబెల్లి



- మూడు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తథ్యం
- నియోజకవర్గంలో అభివృద్ధి పనులను కొనసాగించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని, తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులను నియోజకవర్గంలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్‌చేశారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ తాను రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యుడుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో నియో జకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు పెంచుతూరూ.1750 లక్షలతో మంజూరు చేసి శంకుస్థాపన చేశామని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా నేటి వరకు సదరు పనులను ప్రారంభించలేదని ఆరోపించారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మెరుగైన ఆరోగ్య అవసరాల కోసం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు వెంటనే చేపట్టి పూర్తయ్యేలా చూడాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఎంతో చారిత్రాత్మకమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వల్మిడి సీతారామస్వామి దేవస్థానం, బమ్మెర ప్రాంగణాలను టూరిజం సర్క్యూటివ్గా ఏర్పాటు చేస్తూ దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతి కల్పించాలనే సంకల్పంతో రూ.25 లక్షలతో టూరిజం హొటల్ ను మంజూరు చేసి శంకుస్థాపన చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. కొడకండ్ల మండల కేంద్రంలో పద్మశాలిల జీవన ఉపాధి దష్టిలో పెట్టుకొని రూ.61 లక్షలతో చేపట్టిన మినీ టెక్స్టైల్ పార్కు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఎస్ డి ఎఫ్, సిఆర్ఆర్, ఎంఆర్ఆర్ ద్వారా పనులను వెంటనే మొదలు పెట్టాలని కోరారు. హైకోర్టు ఉత్తర్వులతో పార్టీ ఫిరాయించిన ముగ్గురు శాసనసభ్యుల సభ్యత్వం రద్దవుతోందని, ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తథ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పళ్ళ సుందరరామ్ రెడ్డి, పాలకుర్తి మండల అధ్యక్షుడు నవీన్, దేవరుప్పుల మండలాధ్యక్షుడు దయాకర్, కొడకండ్ల మండల అధ్యక్షులు సిందే రామోజీ, మాజీ ఎంపీపీ బసవ సావిత్రి మల్లేశం, ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్, రామ్ సింగ్, సోమయ్య, చింత రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి

- చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు హాజరు కావాలి
- ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సోమవారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఎమ్మెల్యే యశ స్విని రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను నిర్మించాలని. మంచుప్పుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న పేదలకు తాగునీరు అందించడంతో పాటు కరెంటు సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. పాలకుర్తి మండలంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు హాజరు కావాలని కోరారు. చెన్నూర్. పాలకుర్తి రిజర్వాయర్ పనులు పెండింగ్లో ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆ పనులను పూర్తి చేయాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్లను పేదలందరికీ ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి ఇంటిస్థలంతో పాటు ఇండ్ల నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని, పాలకుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ను పున నిర్మాణం చేయాలని, మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ పేరుతో స్మారక భవనం నిర్మాణం చేపట్టేలా ప్రయత్నం తరపున కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ పనులను పూర్తి చేసి రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పాలకుర్తిలో గత పాలకుల నిర్లక్ష్యంతో విద్య వ్యవస్థ కుంటుపడిందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం ప్రత్యేక దష్టి పెట్టామని తెలిపారు. ప్రభుత్వమే ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తుందని వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.

జిల్లా దివ్యాంగుల కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల నియమావళి 2018, వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 10 (1), (2)ను అనుసరించి జిల్లా స్థాయిలో దివ్యాంగుల కమిటీని ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారిజెట్టి జయంతి సోమవారం తెలిపారు. జిల్లాస్థాయిలో నమోదైన సంస్థల నుండి చట్టంలోని షెడ్యూల్లో నిర్ణయించిన 5రకాల వైకల్య వర్గాల నుంచి ఒక్కో వర్గానికి ఒక్కొరు చొప్పున రెండేళ్లకాల పరిమితికి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వివిధ రంగాల్లో నిర్దిష్టమైన వైకల్యంగల దివ్యాంగులలో పరిజ్ఞానం, అనుభవం కలిగిన ఐదు నుంచి పదిమంది ప్రసిద్ధులను వారిలో ఒకరు మహిళ, ఒకరు షెడ్యూల్డ్ కులాల వర్గానికి చెందిన లేదా షెడ్యూల్డ్ తెగలు వర్గానికి చెందిన అభ్యర్థి నుండి రెండేళ్ల కాలపరిమితికిగాను దరఖాస్తుల స్వీకరిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో వారికి సంబంధించిన ప్రశంసా పత్రాలను జతపరిచి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈనెల 18 లోపు అందజేయాలన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



నూతన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ని హైదరాబాద్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు జనగాం జిల్లా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్ రెడ్డి తెలిపారు. వీరితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా, ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షులు బోనసి క్రాంతి, లింగాల గణపురం యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్ , రఘునాథ్‌పల్లి యూత్ అధ్యక్షులు గోల్లూరి పృథ్వి, స్టేషన్‌ఘన్‌పూర్ యూత్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్కీరెడ్డి ప్రశాంత్‌రెడ్డి,లింగాలఘణపురం మండల్ మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ అబ్బాస్, మాణిక్యపురం విజయడైరీ చైర్మన్ రాగం నారాయణ,ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, కొమ్ముగాళ్ళ రాకేష్. యూత్ నాయకులు జూని. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి సాయం

స్టేషన్‌ఘన్‌పూర్ : చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఆటో కార్మికుడు షాబు సేన్ అకాల మరణం చెందగా, సోమవారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిరుపేద కుటుంబానికి బియ్యంను నామాల మల్లేష్, పసుల వెంకటేష్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఊరడి సతీష్ అందించారు. ఈకార్యక్రమంలో షాబుద్దీన్, సమీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన కేవీపీఎస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



పోలీస్ స్టేషన్లో నూతనంగా వచ్చిన ఎస్సై బండి శ్రావణ్ కుమార్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుతూటి దేవదానం వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి ఆలేరు జూకంటి పౌల్ వ్యవసాయ కార్మిక సంఘం లింగాల గణపురం మండల కార్యదర్శి మబ్బు వెంకటేష్ కలవడం జరిగింది.

విజయ డెయిరీని బలోపేతం చేద్దాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విజయడెయిరీ పాలఉత్పత్తిదారుల సహకార సంఘంను పాడి రైతులంతా సమిష్టిగా బలోపేతానికి కృషి చేద్దామని సొసైటీ నూతన అధ్యక్షు లు గుర్రపు కుమారస్వామి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నియోజక వర్గ కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా నమిలిగొండ గ్రామానికి చెందిన గుర్రపు కుమారస్వామి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, కార్యదర్శిగా భూక్యలాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మావోను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలి

సీపీఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సూర్యం



నవతెలంగాణ-బయ్యారం:
మార్కిస్టు మహోపాధ్యాయుడు మావో 48వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో మావో చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావితమైన వ్యక్తులలో మావో ఒకరని అన్నారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ఆలోచన విధానాలని ప్రపంచమంతా కొనియాడారన్నారు. మావో ఆలోచనలు అనుసరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు జక్కుల యాకయ్య పూజల లచ్చయ్య, టౌన్ కమిటీ నాయకులు గుర్రం పూర్ణ, భక్తుల ధనంజయ, చిన్నం రమేష్, జల్లి వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్:
మార్కిస్టు మావో ఉపాధ్యాయుడు మావో నో స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలను మరింత తీవ్రతరం చేద్దామని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న అన్నారు. సోమవారం మావో 48 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మావో జేడాంగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి .రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, డివిజన్ నాయకులు సామా పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య, పర్వత కోటేష్, జంగిలి సోమ నర్సన్న, సయ్యద్ నిజాముద్దీన్‌లు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సోమశేఖర్‌కు కన్నీటి వీడ్కోలు

భారీగా తరలి వచ్చిన ప్రజలు, నాయకులు
శోకసంద్రంలో చిన్నవంగర
పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ పెద్దవంగర:
ప్రశ్నించే గొంతుక, ప్రగతిశీల భావాలు కలిగిన ప్రముఖ జర్నలిస్ట్ స్వర్గీయ జలగం సోమశేఖర్(43) అంత్యక్రియలు ఆయన స్వగ్రామం చిన్నవంగర గ్రామంలో సోమవారం ముగిశాయి. లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆయన ఆసుపత్రిలో కన్నుమూసిన విషయం తెలిసిందే. అనంతరం పార్థివదేహాన్ని చిన్నవంగర లోని ఆయన నివాసానికి తరలించి, ప్రజల సందర్శనార్థం ఉంచారు. చివరి చూపు చూసేందుకు జనం తండోపతండాలుగా వచ్చారు. అనంతరం ఆయన నివాసం నుంచి పుష్పాంజలి ఘటించిన కుటుంబ సభ్యులు, అభిమానులు పార్థివ దేహం ఇంటి నుండి కదిలి వెళ్తుండగా ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అంత్యక్రియల్లో పాల్గొని, పాడె మోశారు. సోమశేఖర్ పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి ఎర్రబెల్లి పాలాభిషేకం చేశారు. భార్య సునీత, కుమారులు శివ చందన్, శివ రామకృష్ణ, తల్లి లక్ష్మిలను ఓదార్చి, ధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, టీజీసీసీ మాజీ చైర్మన్ నాయకులు అభిమాన్ గాంధీ నాయక్, శ్రీరాం సంజయ్ కుమార్, మెట్టు నగేష్, శ్రీరామ్ సుధీర్, బీసు హరికృష్ణ, కాసాని హరీష్, పలువురు జర్నలిస్టులు సోమశేఖర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో అంతిమయాత్ర నిర్వహించి, ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మండలంలో డీఆర్‌డీఏ పీడీ పర్యటన

సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల, వైద్య శిబిరం పరిశీలన



నవతెలంగాణ-ఇనుగుర్తి
మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను, వైద్య శిబిరాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ఆదేశాల మేరకు డీఆర్‌డీఏ పీడీ ఎస్.మధుసూదన్‌రాజు సోమవారం పాఠశాలలో పర్యటించి రికార్డులను పరిశీలించి శానిటేషన్, పారిశుద్ధం తదితర విషయాలను గురుకుల ప్రిన్సిపాల్ జి.జయశ్రీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని పలు వీధులను పరిశీలించి హరిజన బజార్‌లోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును పర్యవేక్షించారు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా మోటివేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఎమ్మార్వో దామోదర్, ఎంపీడీవో ఉదయశ్రీ, ఎంపీఓ హరిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, వీఆర్ఏలు ఐలయ్య, మధు, గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాస్యం రామ్మూర్తి సేవలు మరువలేనివి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



నవతెలంగాణ-మహబూబాబాద్
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ నేత మాజీ వార్డు కౌన్సిలర్ అమరజీవి దాస్యం రామ్మూర్తి సేవలు మరువలేని అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు. రామ్మూర్తి ప్రథమ వర్ధంతి సభ సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి మాట్లాడుతూ దాస్యం రామ్మూర్తి సేవలు మరువలేనిన్నారు ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడేవాడు దాస్యం రామ్మూర్తి అని అన్నారు. దాస్యం రామ్మూర్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఈవర్ధంతి సభలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి,, దాస్యం రామ్మూర్తి సోదరుడు దాస్యం గోపి, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసం..



నవతెలంగాణ-గూడూరు
గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుండెంగ సెక్టార్ లోని అన్ని గ్రామపంచాయతీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో. దామరవంచ సెక్టార్ లోని భూపతి పేట, వెంగంపేట గ్రామాలో వేర్వేరుగా పోషక మాసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు పోషక మాసం ఆవశ్యకత గురించి అవగాహన పెంపొందించారు. ఈకార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు మంజుల, కళావతి, రాజేశ్వరి, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మహాకవి కాళోజికి ఘన నివాళి..



నవతెలంగాణ-మహబూబాబాద్
మహాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, ఏడి గ్రౌండ్ వాటర్ వాటర్ సురేష్, డిహెచ్ఓ జి.మరియాన్న, డిఎఓ విజయ నిర్మల, డిపిఓ హరి ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయంలోనీ అన్ని విభాగాల సిబ్బంది. పాల్గొన్నారు.

పడకేసిన 'ప్రత్యేక' పాలన..!



గ్రామ పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
వారానికోసారి కూడా గ్రామాలకు రాని వైనం
పంచాయతీ కార్యదర్శులపైనే పని భారం
పారిశుధ్య నిర్వహణతో అనారోగ్యాల బారిన ప్రజలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్:
పల్లెల్లో ప్రత్యేకాధి కారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్థంగా మారిపోయింది. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు, చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోకపోవడం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడడంతో తొర్రూర్ మండలంలో ని వివిధ గ్రామాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు.

ఐదు నెలలుగా..

ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీంతో పంచాయతీల పాలనా వ్యవహారాలను చూసేందుకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రత్యేకాధికారుల పాలన మొదలైన దగ్గరి నుండి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు.. నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా స్థానికంగా పంచాయతీ కార్యదర్శు లపైనే మొత్తం భారం పడుతున్నది. అభివద్ధి పనులు పడకే శాయి. మరమ్మత్తులు అటకెక్కాయి. ప్రత్యేకాధికారుల పాలన కు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచ్‌లు వాడేసుకున్నారు. ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదు. గతంలో చేపట్టిన పలు పనులకే నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండడటంతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో పారి శుధ్యం మెరుగుపడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అ వకాశం ఉంది. అధిక వర్షాలతో ఇప్పటికే గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలుతున్నాయి. డెంగ్యూ కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. పారిశుధ్య చర్యలు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల చిట్టా..?

పంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో అనేక గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్లు చాలా చోట్ల లీకై నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు, పాడైన బోర్లను బాగు చేయించేవారు కరువయ్యారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పాలకవర్గం ఉన్న సమయంలో అప్పోసప్పో చేసి గ్రామాల అభివద్ధికి సర్పంచ్‌లు పూనుకునే వారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో ప్రత్యేకా ధికారులు పట్టించుకోవడం లేదు.

నిధులకు కటకట..

గ్రామ పంచాయతీలు నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేకాధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శులే ఎలాగోలా కార్మికులకు జీతాలు సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామపంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అప్పు చేసి చెల్లి స్తున్నారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చు విషయంలో తప్పుకోవడంతో భారమంతా కార్యద ర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్లమని ప్రత్యేకాధిరులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నారు. ఉన్నతాధికారులు రాకపోవడంతో గ్రామాల్లో సైడ్ కాలువలు శుభ్రం చేయకుండా, దోమల మందు పిచికారి చేయకుండా బ్లీచింగ్ పౌడర్ కూడా ఇవ్వకుండా చెత్త ట్రాక్టర్ కూడా గ్రామాల్లో తిరగడం లేదు .

ప్రత్యేక అధికారులు గ్రామాల ముఖం చూడడం లేదు

తండ రవి యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు చీకటాయపాలెం



గ్రామాలకు నియమించబడ్డ ప్రత్యేక అధికారులు ఇంతవరకు గ్రామా లకు రాకుండా మండల ఆఫీసులోనే సంతకాలు పెడుతూ కాలం వెళ్లదీ స్తున్నారు ఇప్పటికైనా ప్రత్యేక అధి కారులుగా నియమించబడ్డ అధికారులు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే విధంగా వారంలో ఒక్కసారి అయినా గ్రామాలను విజిట్ చేసే విధంగా చూడాలి.

గ్రామాల్లోని సమస్యల్ని పరిష్కరిస్తాం ...

ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి



గ్రామాల్లో ప్రత్యేక అధికారులు నియమించ బడ్డ వారి పని ఒత్తిడి కారణంగా రాకున్నా కూడా గ్రామాల్లో పేరుకపోయిన సమస్యలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా పరిష్క రిస్తున్నాం. గతంలో పంచాయతీ అధికారులు పనిచేసిన కొం త మంది బదిలీ కావడంతో నూతన పంచాయతీ కార్యదర్శులు కొన్ని సమస్యలు ఉన్నా కూడా వాటిని అధిగమించి త్వరలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చూసుకుంటాం. గ్రామాల్లోని ప్రజలు కూడా సహకరించాలి.

అశ్రునయనాల నడుమ సావిత్రమ్మ అంతిమ వీడ్కోలు







పాల్గొన్న జి నాగయ్య, ఎమ్మెల్యే మురళీనాయక్, సాధుల శ్రీనివాస్
పెద్ద ఎత్తున తరలివచ్చిన వివిధ పార్టీల నాయకులు, మహిళ లు
కిలోమీటర్ పొడుగునా జన సందోహం
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సంతాపం

నవతెలంగాణ-మహబూబాబాద్
మానుకోట ప్రజలకు చిరపరిచితురాలు అయిన ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ అంత్యక్రియలు బాధాప్త హృదయాలతో ముగిశాయి. ఆదివారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతిచెందిన సావిత్రమ్మకు మానుకోటలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 29వ వార్డు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య సతీమణి సావిత్రమ్మ అంత్యక్రియలు మానుకోటలో భారీ ఎత్తున నిర్వహించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, టీజీవో జిల్లా అధ్యక్షులు జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవిలు పాల్గొని సావిత్రమ్మ పాడే మోసి నివాళులర్పించారు. అంతిమయాత్రకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు దళిత గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. 5గంటలపాటు అంతిమ యాత్ర కొనసాగగా కిలోమీటర్ల పొడుగునా జనాలు బారులు తీరారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రత్యేక యూనిఫామ్‌తో సావిత్రమ్మ పార్టీ పోరాట జీవితాలను పాటలు ఆలపిస్తూ అంతిమయాత్రలో అగ్ర భాగాన నిలిచారు. గుమ్మనూరు నుంచి నర్సంపేట బైపాస్ సర్కిల్ మీదుగా సుధాకర్ పెట్రోల్ బంకు నుండి నందినగర వరకు అంతిమయాత్ర కొనసాగింది. సావిత్రమ్మను చూడడం కోసం భారీగా తరలివచ్చిన జన సమూహాన్ని చూసి సుర్ణపు సోమయ్య బోరున విలపించగా ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి, ఓదార్చారు. నందినగర్ స్మశానవాటికలో సావిత్రమ్మ కొడుకు శ్రవణ్ దహన సంస్కారాలు చేశారు.

తమ్మినేని సంతాపం

ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్షులు బి వెంకట్, సావిత్రమ్మ మృతి పట్ల సంతాపం సానుభూతి తెలిపారు. సావిత్రమ్మ మృతి మహిళా లోకానికి పార్టీకి తీరని లోటన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు

ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ అంతిమయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు నున్న రాజ్యలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందనూని కవిత, గాడిపల్లి ప్రమీల, సీపీఐ(ఎం) నాయకులు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం చుక్కయ్య, ఐద్వా హన్మకొండ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, నాయకులు వేలూరు ఉప్పలయ్య, సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరన్న కందునూరి శ్రీనివాస్, శెట్టి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బానోతు సీతారాంనాయక్, సమ్మెట రాజమౌళి, దుడ్డుల రామ్మూర్తి, కుర్ర మహేష్, కుంట ఉపేందర్, ఏం పాపారావు మల్లేడి కోటయ్య, హరినాయక్, బొమ్మన అశోక్, మండ రాజన్న, వివిధ మండలాల నాయకులతోపాటు సీపీఐ(ఎం) మానుకోట పట్టణ కమిటీ సభ్యులు అన్ని శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, బాల బిందెల మల్లయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న హేమ నాయకు బానోత్ వెంకన్న, జిన్నా లచ్చయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరినాయక బానోతు వెంకన్న వికలాంగుల సంగం కార్యదర్శి వర్రే బాలకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటు

సావిత్రమ్మ కుటుంబానికి అండగా ఉంటాం
సంతాప సభలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య





నవతెలంగాణ-మహబూబాబాద్
అన్యాయానికి గురైన మహిళలకు అండదండగా నిలిచిన సూర్ణపు సావిత్రమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆమె కుటుంబానికి సీపీఐ(ఎం) అండదండగా ఉంటుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లో సావిత్రమ్మ అంత్యక్రియలు వైకుంఠధామంలో నిర్వహించగా సాధుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో నాగయ్య మాట్లాడారు. సావిత్రమ్మ అంత్యక్రియలో పాల్గొనడానికి వచ్చిన అక్క చెల్లెలు అందరి కళ్ళు చెమ్మగిల్లాయన్నారు. తనకు తోడబుట్టిన చెల్లెలు లాగా ఉన్న సావిత్రమ్మ మృతి తనని కలచి వేసిందని నాగయ్య కన్నీటిపర్యంతమయ్యారు. సావిత్రమ్మ కుటుంబంతో తనకు సాన్నిహిత్యం ఉందన్నారు భార్యను కోల్పోయిన బాధలో ఉన్న సోమయ్య మనో నిబ్బరంతో ఉండాలన్నారు. సావిత్రమ్మ కొడుకు కోడలు కూతుర్లు అల్లుళ్ల బాధ వర్ణనాతీతమన్నారు. మనుషులకు చావు అని వార్యం అయినప్పటికీ సావిత్రమ్మ మృతి ప్రజలను తీవ్రంగా కలిసి వేసిందన్నారు. సాయంత్రం ఒక ఇంటికి ఇల్లాలే కాకుండా పార్టీకి పార్టీలోని కుటుంబ సభ్యురాలిగా కలిసిమెలిసి మెలిగారని, పార్టీ పోరాటంలో మమేకమయ్యారని కొనియాడారు. పార్టీ పోరాటాలలో మహిళలకు అండగా నిలిచే ఉద్యమాలలో తనను భాగస్వామ్యం చేయాలని, ప్రతినిత్యం పార్టీలో చర్చిస్తుందన్నారు. పార్టీ అన్నా ప్రజా పోరాటాలు అన్నా ఆమెకు ఎనలేని గౌరవమని ఇష్టమన్నారు. సావిత్రమ్మ మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటన్నారు. ఆ లోటును తీర్చలేనప్పటికీ ఆ కుటుంబానికి అండదండగా ఉంటామన్నారు. సావిత్రమ్మ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రమ్మ ఆప్యాయత హిమాలయమంతా ఎత్తుగా ఉంటుందని కలిసిమెలిసిపోయి ప్రజా పోరాటాలను విజయవంతం చేయడంలో ముందు ఉంటుందన్నారు. సోమయ్య బాధ ఎవరు తీర్చలేమన్నారు. ఆ కుటుంబానికి పార్టీ అండదండగా నిలుస్తుందన్నారు. బతికినంత కాలం పార్టీకి చేసిన సేవలు గుర్తించుకుంటామని ఆమె చేసిన త్యాగాన్ని మరిచిపోలేమన్నారు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ మహిళా నాయకురాలు సుర్ణపు సావిత్రమ్మ మృతి మహిళా లోకానికి తీరని లోటన్నారు. ఆమె అకాల మరణం తన కుటుంబాన్ని కలచివేసిందన్నారు. ఆమె కుటుంబంతో తమకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. తన భార్య ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో వైస్ చైర్మన్ గా ఉన్న సువర్ణ సోమయ్య సావిత్రమ్మ దంపతులు రాజకీయంగా పరిపాలనపరంగా అండదండగా నిలిచారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడంలో మా కుటుంబం చేదోడు వాదోడుగా పని చేశారన్నారు. మున్సిపల్ పరిపాలన వ్యవహారంలో సలహాలు సూచనలు ఇవ్వడంలో సోమయ్య కుటుంబం ముందు ఉన్నారన్నారు. సావిత్రమ్మ మృతి మహిళా లోకానికి తీరని లోటన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాలుగైదు సార్లు తనను కలిశారని ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. జిల్లా హరికోట్ల రవి మాట్లాడుతూ మరణం అనేది అందరికీ అనివార్యం అయినప్పటికీ ఆకస్మిక మరణాలు మనుషులను కుంగదీస్తాయని, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయన్నారు. తనకు ఎంతో సాన్నిహిత్యం ఉన్న ఆ కుటుంబానికి తాను చేదోడువాదుడుగా ఉంటానన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పల్లి ప్రమీల మాట్లాడుతూ సావిత్రమ్మ లేనిలోటు జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఆమెతో ప్రజా పోరాటాలు పాల్గొన్న జ్ఞాపకాలు మరిచిపోలేమన్నారు. ఆమె కుటుంబంతో ఐద్వా 30 ఏళ్లుగా విడదీయలేని సంబంధం ఏర్పరచుకుందన్నారు. సావిత్రమ్మను మరువలేక పోతున్నామని ఆమె ఆశయ సాధన కోసం పని చేస్తామన్నారు

గణపతి విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-వరంగల్

గణపతినవరాత్రుల ఉత్సవ సందర్భంగా విగ్రహ ములను నిమజ్జనం చేసే ఉరుసు చెరువు వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రజావాణిలో అడిషనల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో నాలుగు క్రేన్లు ఏర్పాటు చేయాలని, ఉర్సు చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క చెత్తా చెదారం ఉందని, వెంటనే తొలగించాలని తెలిపారు. విద్యుత్, లైట్లను ఏర్పాటు చేయాలని రోడ్లు సమాంతరం చేసి మొరం పోయించాలని, పారిశుద్ధ పనులు చేపట్టాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రధాన రహదారులలో గుంతలను పూడ్చాలని వినతిపత్రంలో కోరగా అడిషనల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి స్పందించి వెంటనే తగు ఏర్పాటు చేయుటకు అధికారులను ఆదేశించారు.



అమర కళాకారుల సంస్మరణ సభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం శివనగర్ లోని తమ్మెర భవన్‌లో బత్తుల సుప్రియ అధ్యక్షతన అమర కళాకారుల సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్ మాట్లాడుతూ సుద్దాల హనుమంతు తన ఆట పాటలతో కవిత్వంతో గ్రామాల్లో భూస్వాముల ఆగడాలకు వ్యతి రేకంగా, నిజాం పాలకులను ఎదిరించి ప్రజా పోరాటాలకు ఊపు తీసుకొచ్చాడు అన్నారు. సుద్దాల హనుమంతు కవిత్వంలో ఆవేశంతో పాటు ఆలోచన సామాజిక స్పృహ ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వీర గాథలను పాడుతూ చిన్నబోయిన అప్పన్న- కమలమ్మ దంపతులు భూస్వామ్య జమీందారులకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ప్రజా వాగ్గేయకారుడు ఎండి నిస్సార్ పల్లె పాటలతో ప్రజలను చైతన్యం చేశాడన్నారు. ఎల్లమ్మకంటి శ్రీనివాస్-సుజాత దంపతులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరగాథలను పాడుతూ ఉద్యమంలో పని చేశారన్నారు. ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర క్రిష్ణ, ఎండి మున్ని, సాంబలక్ష్మి, కలమంచి చిన్న యాదగిరి, సుమలత, వసంత, శాంతి, లలిత, రజిత, శ్రీలత, శ్రీకన్య, విమల, స్వప్న, వెంకటాద్రి పాల్గొన్నారు



ఉద్యమకారుడి మృతికి పలువురి సంతాపం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కొమ్మారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మృతికి పలువురు సంతాపం తెలిపారు. మతదేహంపై పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదినూరి సాయి కష్ణ, చల్లా శ్రీపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, మెరుగు విజయ్, కొల్లి రామచంద్రారెడ్డి, ఎండీ అన్వర్‌పాషా, యూత్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తదితరులు సంతాపం తెలిపారు. ఉద్యమకారుడు కొమ్మారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మృతికి మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య సంతాపం ప్రకటించారు. పొడిశెట్టి సత్యం, రావుల భాస్కర్‌రెడ్డి, కారింగుల సురేష్, దుగ్గి వెంకట్‌రెడ్డి, రామారపు భద్రయ్య, యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు, దోలి రవి, మర్రెడ్డి కోటిరెడ్డి, కొయ్యేడి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, రామారపు లక్ష్మీనారాయణ, రాపాక లచ్చులు, వడ్డూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్లు పరామర్శించారు. నెక్కొండ మండల ఫార్మసీ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దొడ్డ వెంకన్న, చల్ల లక్ష్మారెడ్డి, అనంతుల మురళి, సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పెరుమాండ్ల ప్రశాంత్, దొంగల అశోక్, అన్నారపు సాయి, జన్ను కనకరాజు, మోహన్ వారికి సంతాపం ప్రకటించి, నివాళులర్పించారు.

బల్దియాలో ప్రజావాణికి 54 వినతులు

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కమీషనర్ రాజేందర్‌రెడ్డి ప్రజల నుండి వినతులు స్వీకరించి, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల ఇంజనీరింగ్ 17,హెల్త్, సానిటేషన్ 6,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)3, టౌన్‌ప్లానింగ్ 28, మొత్తం 54విభాగాల వారీగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేకర్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డీఎఫ్ఓ శంకర్‌లింగం, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్‌రావు, టిపిఆర్ఓ కోలా రాజేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ కమిషనర్ కష్ణారెడ్డి, టిఓ బీర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-ఖానాపురం

రక్తదానం, సమాజ సేవలో పేరుగాంచిన కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తండ్రి కన్నె కుమారస్వామి అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించగా, పార్థివ దేహానికి మండల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ వేములపల్లి ప్రకాష్ రావు, రాగంపేట మాజీ సర్పంచ్ భాష బోయిన ఐలయ్య, సతీష్, వీరస్వామి, దుగ్యాల రాజేశ్వర్‌రావుతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు మీటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కరెంటు మీటర్లు లేని ప్రతీ ఇంటికి తప్పనిసరి పెట్టుకోవాలని ఏఈ రవికుమార్ తెలిపారు. మండలంలోని ఏనుగల్లు సెక్షన్ పరిధి గ్రామాల్లో సోమవారం కరెంటు మీటర్లు లేని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఒక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత 'డాక్యుమెంట్స్' ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డ్‌తో పాటు రూ.938లను గ్రామానికి సంబంధించిన లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ లేదా అసిస్టెంట్ లైన్‌మెన్‌కు చెల్లిస్తే మీకు విద్యుత్ మీటర్ అమర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17 ప్రజాపాలన జరగనున్న నేపథ్యంలో వినియోగదారులు మీటరు గల నెంబరు ను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుని 200యూనిట్ల గహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన రాజనాల

నవతెలంగాణ-కాశీబుగ్గ



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ వరంగల్ మాజీ అధ్యక్షుడు రాజనాల శ్రీ హరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివద్ధి కోసం కష్టపడి పని చేసిన మహేష్ కుమార్‌గౌడ్‌ను పిసిసి అధ్యక్షునిగా నియమించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మావో స్ఫూర్తితో పోరాటాలు చేద్దాం

- న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి క్రిష్ణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

మావో స్ఫూర్తితో ప్రజా దోపిడి విముక్తి పోరాటాలను బలోపేతం చేద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి క్రిష్ణ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ ఎల్బీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో మావో 48వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు మావో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆరెల్లి క్రిష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ ఖన్నా, మొగిలి వెంకట్ రెడ్డి, మిస్రిన్, రాచకొండ రంజిత్, ముషారఫ్, అర్జున్, వంశీకష్ణ, జీవన్ పాల్గొన్నారు.

పల్లె దవాఖాన రహదారి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



రోహిర్ (రోయ్యూరు)లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖాన)కు రహదారి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్యతో కలిసి ఏటూరునాగారం మండలంలోని రోహిర్ (రోయ్యూరు)లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖాన)ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానకు రహదారి సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, దాన్ని గమనించి కలెక్టర్ వారం రోజులలో రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలని మరియు నిరంతర విద్యుత్ సౌకర్యము ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కాళోజీ 110వ జయంతి

నవతెలంగాణ-వరంగల్

కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు 110 జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు పుట్టుక నీది,చావు నీది బతుకు అంతా సమాజానిది అని వారు మాట్లాడిన మాటలను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు పీవీ నసింహారావు లాంటి గొప్ప వ్యక్తికి దిశ నిర్దేశం చేసి వారి రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉన్న గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. తెలుగు భాషకు కాలోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలుగు భాష సంస్కతిని పెంపొందించుటకు చేసిన కషి ఫలితంగా ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి వెంకట రమణ , జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఉమా రాణి, కాళోజీ నారాయణరావు రాసిన పుస్తకాలు, వారి జీవన విధానం గురుంచి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు.



పర్వతగిరి : మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ శంకర్ మాలోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాళోజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్ కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, ఏపీ ఓ సుశీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వప్న, కంప్యూటర్ ఆపరేటర్లు షబానా, రాజేష్, సరిత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడారు. మండలంలోని ఏనుగల్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మండల నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధనలక్ష్మీ, సూపరిండెంట్ జానకి దేవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శేషగిరి, టైపిస్టు మంజుల మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి రామచందర్‌రెడ్డి, ప్రజా సంఘ నాయకులు మామిండ్ల చెన్నయ్య, పెద జన భూసాధన కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరిపట్ల అంజయ్య, బరిగల డానియల్,అబిడి సోమిరెడ్డి పాల్గొన్నారు.

గీసుగొండ : 16వ డివిజన్ ధర్మారంలో గల ఎస్ఎస్ డిగ్రీ కలాశాలలో ప్రజాకవి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలను కేయూ దూరవిద్య కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజమౌళి, ప్రణవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈగల భారతి ఆధ్వర్యంలోకాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలలో పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, ఎంపీఓ సునీల్ రాజ్, గుణ శ్రీ, వనమ్మ, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మత్తుని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు అధిక మోతాదు యాంటిబయాటిక్ మందులతో వైద్యం చేయొద్దు

ఆసుపత్రి ఎస్టాబ్లిష్‌మెంట్‌పై విచారణ జరిపి క్రిమినల్ చర్యలకు సిఫారసు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

ఆర్ఎంపీ వైద్యులు అధిక మోతాదు యాంటీ బయాటిక్ మందులు వాడితే చర్యలు తప్పవని, అబ్బాపూర్ గ్రామానికి చెందిన లావణ్య యాంటీ బయాటిక్ అధిక మోతాదు వాడడం వల్లే మృతి చెంది ఉంటుందని, ఆ ఆసుపత్రి ఎస్టాబ్లిష్ మెంట్‌పై విచారణ జరిపి క్రిమినల్ చర్యలకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. విష జ్వరంతో తల్లి మృతి చెందిందని వివిధ పత్రికల్లో



ప్రచురితమైన వార్త కథనానికి సోమవారం కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య బందాన్ని చనిపోయిన లావణ్య గ్రామమైన ములుగు మండలం అబ్బాపురం గ్రామం సోమవారం వెళ్లి విచారణ చేపట్టారు. వైద్య బందం విచారణ మేరకు లావణ్య గత రెండు రోజులుగా చాతి నొప్పితో బాధపడుతూ ఒక ప్రైవేట్ ఆసుపత్రి ములుగుకు వచ్చి వైద్యం చేసుకున్నట్టు వారి కుటుంబ సభ్యుల ద్వారా వైద్య బందం తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు రాసిన పస్క్రిప్షన్ ప్రకారం కూడా చాతి నొప్పి రాసి, ప్రాథమిక పరీక్షలైన ఈసీజీ ఎక్రే లాంటి పరీక్షలు చేయకుండా గ్లూకోజులు, అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, పారాసెటమాల్ ఇంజక్షన్ రోగికి ఇవ్వడం జరిగిందని, అవి గ్రయించి డిఎంఎం అండ్ హెచ్ఓ ఆదేశాలతో ములుగులో రోగి చికిత్స చేసుకున్న క్లినిక్ ని కూడా తనిఖీ చేయగా అతనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకపోగా ఎక్కువ మోతాదులో హైయర్ ఆంటీబయాటిక్సి ఇస్తున్నట్టు గ్రహించి షోకాస్ నోటీస్ అందించారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు పునరావృతమైతేక్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం క్రిమినల్ కేసులు పెడుతామని హెచ్చరించారు. ఈ వైద్య బందంలో డాక్టర్ రణధీర్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ ప్రసాద్ రాణి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను నిలిపివేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఆర్ఎంపీలపై అధికారుల దాడులు నిలిపి వేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపీపీ ఎంపీ సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎన్. హరిబాబు, ఆర్ఎంపీ,పీఎంపీ అసోసి యేషన్ డివిజన్ అధ్యక్షులు తాడబోయిన స్వామినాథ్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ఎంపీ, పీఎంపీలు నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలుగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఆర్ఎంపీలపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణాల్లో స్లమ్ ఏరియాలో ప్రభుత్వ వైద్యులు అందుబాట్లో లేకపోవడం వల్ల ప్రజలు రోగాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సను చేసి సకాలంలో పట్టణంలోని వైద్యుల వద్దకు పంపించడం వల్ల అనేక



మంది ప్రమాణాలను రక్షించడంలో సహాయ పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వైద్యం అందిచకపోవడం వల్ల ప్రత్యామ్నాయంగా ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థ పుట్టిందన్నారు. నాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆర్ఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వటానికి జీవో 429 విడుదల చేసిందని తెలిపారు. ఈ జీవో ప్రకారం అనేక మంది ఆర్ఎంపీ లకు శిక్షణ కూడా ఇచ్చారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 429 జీవో ప్రకారం ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. శిక్షణ ఇవ్వకపోగా దాడులు చేస్తూ ఆర్ఎంపీలపై కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దాడులను నిలిపివేసి ఆర్ఎంపీ, పీఎం పీలకు శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగం పెల్లి కిరణ్, వరంగల్ జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేష్, ఉపాధ్యక్షులు పెండ్యాల సదానందం, మావిడాకులు రాజిరెడ్డి, పెండ్యాల మధు, మూటపోతుల రవి, ప్రధాన కార్యదర్శి పసరగొండ రమేష్, సంయుక్త కార్యదర్శి, పాలడుగుల జీవన్, కోశాధికారి గజ్జెల్లి రవీందర్, వరంగల్ సిటీ అధ్యక్షులు మామిడి ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులు మాదాసి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సిరాజుద్దీన్, ఉపాధ్యక్షులు రహీముద్దీన్, చంద్రమౌళి కార్యదర్శి గోపగాని కిరణ్, సంయుక్త కార్యదర్శి నల్గొండ సుధాకర్, కోశాధికారి జన్ను నరేష్ కార్యవర్గ సభ్యులు దామోదర్, ఆర్ వెంకటేశ్వర్లు, సార సాంబశివుడు నర్సంపేట మండలం అధ్యక్షులు పుట్ట హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత కాళోజీ నారాయణరావు

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజాకవి కాళోజీ స్ఫూర్తి ప్రదాయులని, వారి రచనలు అనేక మందిని చైతన్యం వైపు నడిపించాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజీ చిత్రపటానికి, పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచేలా కాళోజీ అనేక రచనలు చేసారని, తెలంగాణ భాష యాసనును వ్యాప్తి చెందేలా ఆయన రచనలు ఉండేవని గుర్తు చేసారు. రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కాళోజీ రచనలు ఎంతో దోహద పడ్డాయన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన ప్రజావాదిగా ఆయన గుర్తింపు సాధించుకున్నారని, ప్రజల ప్రతి పోరాటంలో సాహిత్య పరమైన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్‌జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో..

ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలోకాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమానికి



ప్రిన్సిపాల్ యారవ కవితా రెడ్డి,పాఠశాల డైరెక్టర్స్ బొల్లం రవి, కందాల రమేష్, సానికొమ్ము వెంకటప్ప రెడ్డి, ఏళ్ల మధుసూదన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కాళోజి చిత్రపటానికి నివాళు లర్పించి తెలంగాణ భాష పరిరక్షణకు పాటు పడతామని ప్రతిన పూనారు.

వెంకటాపురం : మండల కేంద్రంలోని మీసేవ కేంద్రం లో ప్రజాకవి కాళోజీ జయంతి, తేజావత్ రామచంద్రు నాయక్ పుట్టినరోజు వేడుకలను సోమవారం న్యాయవాది చిడెం రవి కుమార్ ఆధ్వర్యంలో గణంగా జరుపుకున్నారు. మహాత్మా చైతన్య వేదిక అధ్యక్షులు న్యాయవాది చిడెం రవికుమార్ కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిడెం రవి కుమార్ మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వని అని కొనియాడారు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం అని పేర్కొన్నారు.



తేజావత్ రామచంద్రు పుట్టిన రోజు వేడుకలు

అనంతరం ఒరిస్సా రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రెటరి, రిటైర్డు ఐఎఎస్ తేజావత్ రామచంద్రునాయక్ పుట్టిన రోజు వేడుకలు వెంకటాపురం మండల కేంద్రంలోని న్యాయవాది చిడెం రవి కుమార్ గహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో బట్ట రాజేష్, రాంబాబు, ఏడుకొండలు, వినోద్, రామకష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని లింగాల గ్రామ పంచాయతీ పరిధిలోగల కొడిశల, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో కొడిశెల ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు తోలెం దేవదాస్ ఆధ్వర్యంలో కాలోజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవదాస్ మాట్లా డారు. అనంతరం తెలుగుభాష ఉపాధ్యాయుని పాఠశాల బృందం శాలువాతో సన్మానించారు.

'ఐలాపూర్'లో మహాన్నదానం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లోని ఐలాపూర్ వినాయక మండపం వద్ద సోమవారం ప్రజలు, విగ్రహాల నిర్వాహకులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు నాయకులు, ప్రజా సంఘాల నేతలు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరందాత అగుల్ల నరేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ విఘ్నేశ్వర కమిటీ అధ్యక్షులు పోలెబోయిన సంతోష్, సభ్యులు, కమిటీ పెద్దలు మైపతి గోపాల్, ముంజ ప్రదీప్, కూచన సురేష్, పోలెబోయిన రమేష్, ఎట్టి నరేష్, తమ్మల సమ్మయ్య గౌడ్, ముత్తినేని లక్ష్మయ్య గడ్డం సత్యం, గడ్డం మొగిలి గౌడ్, పాలకుర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు నిలిపేయాలి

ఆర్ఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజమనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీల, పిఎంపీపై దాడులను నిలిపివేయాలని, మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఆర్ఎంపీ వ్యవస్థని నిర్వర్యం చేస్తూన్నాయని ఆర్ఎంపీల సంఘం జిల్లా అధ్యక్షులు రాజమనోహర్‌రెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి అదనపు కలెక్టర్ మహేందర్‌జికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీ లపై దాడులు చేయడానికి ఖండించారు. ఆర్ఎంపిలపై జరుగుతున్న దాడులను నిలిపివేసి ఆర్ఎంపిలకు శిక్షణ ఇప్పించేలా ప్రభుత్వం సిఫారసు చేయలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా రాజమనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో లేనందున ప్రత్యామ్నాయంగా ఆర్ఎంపి వ్యవస్థ ఉధ్భవించి తరతరాలుగా ప్రజాదరణతో కొనసాగుతుందన్నారు. ఆర్.ఎం.పి వ్యవస్థ రద్దయితే గ్రామీణ ప్రజలకు అందుబాటులో వైద్య సౌకర్యం లభించక తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో వైద్య సేవలు పొందడం ప్రజల ప్రాథమిక హక్కు ఆ హక్కుకు భంగం కలిగించడం మెడికల్ కౌన్సిల్ కు సమంజసం కాదని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల తోట అనిల్, ఎండీ అంకుస్, శంకర్‌రావు, మధుసుధన్, మొగిళి, పైడి, జనార్ధన్, లెనిన్, సదానందం, ధనుంజయ, రాజేందర్, తిరుపతి, శ్రీను, యగేందర్ పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్‌రావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిడబ్లుఓ స్వర్ణలత లెనినా సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రజావాణి వాయిదా

హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సోమవారం తెలిపారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు కలెక్టర్ తెలిపారు.ఈ మార్పును ములుగు జిల్లా వాసులు గమనించి అర్జీదారులు బుధవారం నాడు హైదరాబాదు లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో తెలిపారు.

వంట పథకాన్ని ప్రైవేటుపరం ఆలోచనను విరమించుకోవాలి

నవతెలంగాణ-ములుగు

వంట పథకాన్ని ప్రైవేటు పరం చేసే ఆలోచన విధానాలను విరమించుకోవాలనీ ఏఐటియుసి ఆధ్వర్యంలో ములుగు మండల వంట కార్మికుల సమస్యలు పరిష్కార నిమిత్తం మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాస్‌కు సోమవారం వినతి పత్రం అందచేశారు. మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరం చేసే విధానం విరమించుకోవాలి, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన రూ.10వేల వేతనం వెంటనే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ.25 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం నాయకులు, రాజకుమారి, లక్ష్మి, కమలక్క, భాగ్య, పద్మ పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్‌గా దేవదాసు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా కన్వీనర్‌గా ములుగు పట్టణానికి చెందిన కనకం దేవదాసు మాదిగ నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం సమావేశంలో జిల్లా కన్వీనర్‌గా కనకం దేవదాసును తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య నియామకపత్రం అందజేశారు. జన్ను నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా అన్ని గ్రామాల్లో మండలాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాలను నియమించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలుమ కంటి దయాకర్, మేకల చేరాలు ,సీనియర్ దళిత సంఘాల నాయకులు నదునూరి రమేష్, బోడ రాములు, మట్టెవాడ తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని రుద్రారం గ్రామంలో విస్తతంగా పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి నస్పూరి నాగరాజు కుటుంబాన్నీ, మంథని ఎంకయ్య, పోటు రాజిరెడ్డి, కాటారం మండలంలోని గంగారం గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్ సగ్గేం రమేష్, కాంగ్రెస్ నాయకులు జపయ్య, కోట రాజబాబు, చంద్రమోహన్, చిగురు సది, గట్టయ్య, చంద్రగిరి అశోక్ పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలి

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సేవాలాల్ సేన ఆశయాలను కొనసాగించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ అన్నారు. సేవలాల్ సేన పదవ ఆవిర్భావ వేడుకలు జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు సంతోషనాయక్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రూప్సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రామ్‌సింగ్‌నాయక్, ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు భూక్య రాజ్ నాయక్, చిట్యాల అధ్యక్షుడు లావుడియా రాజునాయక్, మలహర్‌రావు అధ్యక్షుడు లకావత్ తిరుపతినాయక్, టౌన్ ప్రెసిడెంట్ నంగావత్ రాజేంద్రప్రసాద్, చిట్యాల మహిళా అధ్యక్షురాలు లావుడ్య పార్వతి బాయి, టౌన్ ప్రధాన కార్యదర్శి బానోతు నరేష్‌నాయక్, అజ్మీర నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

తాత్కాలిక భవనంలోకి తరలించాలి



ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసెఫ్

నవతెలంగాణ- భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను తాత్కాలిక భవనానికి తరలించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ తెలిపారు. సోమవారం జయశంకర్-భూపాలపల్లి డీఈఓకు వినతిపత్రం అందజేసి జోసెఫ్ మాట్లాడారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా తాగడానికి మంచినీటి సౌకర్యం లేక పాఠశాల పక్కన ఇంటి నుండి బోరు సహాయంతో నీటిని వినియోగిస్తున్నారని అన్నారు. సరైన వసతులు లేక తరగతి గదిలోనే వాడుకోవాల్సి వస్తుందని అన్నారు. వర్షాలు పడితే కిటికీల నుండి వర్షపు నీరు వచ్చి చేరుతుందని అన్నారు. స్నానపు గదులు లేవని, టాయిలెట్స్ నుండి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. వంట రూమ్ లేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

ఘనంగా కాళోజీ జయంతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రముఖ కవి, రచయిత, అక్షర యోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి పాల్గొని కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాళోజీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, సతీష్‌రెడ్డి, చంద్రకల, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



సమస్య పరిష్కారానికి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 25 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని, వాటి పరిష్కరం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధి సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'మండలకేంద్రంలో భూమి కేటాయించాలి'

- అల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్



గిరిజన సహకార సంస్థకు పెట్రోల్ బ్యాంకుకు మండల కేంద్రంలో భూమిని కేటాయించాలని అల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరి లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మోటామ్ వెంకటేశ్వర్లు, దళిత సంఘం నాయకులు వేమూనూరి జక్కయ్య, సకినారపు చందు, దీకొండ మల్లేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగ నియమాకాలు

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు ప్రొఫెసర్‌లు-14, అసోసియేట్ ప్రొఫెసర్‌లు-16, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు-29, సీనియర్ రెసిడెంట్‌లు-35, అనాటమి పైథాలజీ, బయో కెమిస్ట్రీ, ఫార్మా కాలేజీ, పతాలజీ, మైక్రో బయాలజీ ఫోరోనిసిక్ , మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, డెర్మటాలజీ, వెనేరాలజీ, జనరల్ సర్జరీ, తదితర విభాగాలలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సర్టిఫైడ్ కాపీలు జతపరచాలని తెలిపారు. ఈనెల 12న ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. సంబంధిత నోటిఫికేషన్ ఖాళీల వివరాలు http://www.gmcbhpl.comలో వెబ్‌సైట్‌లో ఉన్నాయని సందర్శించి తెలుసుకోవాలని సూచించారు.

ప్రయాణీకుల కోసం బెంచీలు వితరణ

- ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్‌కు, ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్‌కు అవసరం నిమిత్తం వచ్చి వెళ్లేవారు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బస్ స్టాప్ వద్ద ప్రయాణికులు కూర్చోడానికి సౌకర్యం లేదు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బెంచీలు వితరణ చేసి బస్టాండ్‌లో సోమవారం ఏర్పాటు చేశారు. ఇటీవల ఓ వృద్ధురాలు నిలబడి నీరసించి కింద పడిపోగా అయిలి మారుతి స్పందించి సొంత ఖర్చులతో ఐదు బెంచీలు బస్టాండ్‌లో ఉచితంగా వేయించారు. దీంతో పలువురు ప్రయాణికులు జయశంకర్ ఫౌండేషన్ వారిని అభినందించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్, ఎంపీడీఓ

నవతెలంగాణ-మహదేవపూర్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన వల్ల జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మహాదేవ పూర్ మండలంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సోమ వారం పెద్దంపేట వాగు, మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి వరదలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నీటిని కాచి వడపోసి తాగాలని, సూచించారు. గ్రామాల్లో పారిశుద్య చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. పశువుల కాపర్లు అటు వైపు వెళ్లవద్దని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో డప్పుచాటింపు చేయిస్తామని అన్నారు.





అకాల వర్షాలు... రైతాంగానికి అపార నష్టం..!
నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం:
గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బతీశాయి. పలు గ్రామాల్లో చేతికి వచ్చిన పంటలకు అపార నష్టం వాటిల్లడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షం కారణంగా మండలంలో అత్యధికంగా సాగులో ఉన్న వరి, మొక్కజొన్న పంటలతో పాటు ఇతర పంటలు నేలకొరిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో సాగులో ఉన్న మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిని చాలా చోట్ల మొక్కజొన్న పంట నేలకొరిగింది. పలుచోట్ల రెండు మూడు రోజులపాటు నీరు నిల్వ ఉండడంతో మొక్కజొన్న కంకి పులిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. అదే విధంగా మండలంలో అత్యధికంగా సాగులో ఉన్న వరి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. భారీ వర్ష తాకిడికి వాగులు, వంకలు పొంగి పొర్లడంతో చాలాచోట్ల వరి పొలాలు పూర్తిగా కొట్టుకుపోవడం, మేట వేయడం, నీరు నిల్వ ఉండి కుళ్ళిపోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మిర్చి సాగు చేస్తున్న రైతులకు కూడా అపార నష్టం వాటిల్లిందని, తోట వేసిన మొదట్లోనే అకాల వర్ష తాకిడికి పలుచోట్ల మిర్చి తోటలు మేట వేసి కొట్టుకుపోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం పంట చేతికి అందివచ్చిన సమయంలో అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే అకాల వర్షాల కారణంగా చివరికి కన్నీళ్లు మిగిలిస్తున్నాయని రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన రైతుల పంటల సర్వేను సమగ్రంగా నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

కొత్తల పండుగకు సెలవు ఇవ్వాలని ఐటీడీఏ పీవోకు వినతి

నవతెలంగాణ-గూడూరు
ఈనెల ఉత్తర కార్తె మొదటి పాదంలో ఆదివాసి గిరిజన సంప్రదాయాల పండుగలు కొత్తల పండుగలు పురస్కరించుకొని వచ్చే గురువారం స్థానిక సెలవు ప్రకటించాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెనుక ప్రభాకర్ చిత్ర మిశ్రాకు వినతి పత్రాన్ని ఏటూర్ నాగారంలో ఐటీడీఏ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇరుప దేవేందర్, వాసం కృష్ణ, ములుగు జిల్లా నాయకులు చింత రమేష్, ఈసం విజయ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్
టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు జన్మదినోత్సవ వేడుకలు సోమవారం మానుకోట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచి రవీందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్‌రావు అందుబాటులో లేకపోవడం తో కార్యకర్తలు అందరూ కలిసి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బానోత్ రవి కుమార్, యాస వెంకట్ రెడ్డి, జెర్రిపోతుల వెంకన్న, మంగళంపెల్లి కన్నా, ముత్యం వెంకన్న, నాయిని రంజిత్, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, ఎస్‌కే. ఖలీల్ మార్నేని కిరణ్, మడత వెంకన్న, రాజు నాయక్‌లు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల ఫోరం
రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి
ఎడిఏ కవిత

నవతెలంగాణ-గూడూరు
గంగారం మండల కేంద్రంలో విద్యుత్తు వినియోగదారుల కన్స్యూమర్ ఫోరం కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఏడిఏ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం గంగారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు, రైతులు విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్నా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కావున గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల విద్యుత్తు వినియోగదారులు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలో సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మాలోతు రాంబాబు, మాజీ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్ననాయక్, జిల్లా నాయకుడు రమేష్, బానోత్ శ్రీను, సేవాలాల్ ఉద్యోగ సేన నాయకుడు అజ్మీర సునీల్, నాయకులు వినోద్, శివ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంప్రదాయక వంటల ప్రదర్శన
ఘనంగా కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్‌లో తెలంగాణలో వివిధ సందర్భాలలో ఉపయోగించే సాంప్రదాయక వంటకాలను, పిండి వంటలను ప్రదర్శన చేశారు. మడుగులు, కట్ట గారెలు, సకినాలు, గవ్వలు, చెకోడీలు, గరిజలు, సత్తి పిండి, నువ్వుల పిండి, పల్లీల పిండి, పజ్జోన్న గడక, రాగి జావా, జొన్న రొట్టెలు, గోంగూర పచ్చడి, పెరుగు పులుసు, వెల్లుల్లి కారం, సల్ల చారు, సర్వ పిండి, పులిహోర, కారపూస మొదలగు వాటిని ప్రదర్శన చేశారు. . మొదటగా ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజి జీవిత చరిత్ర మీద పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, తెలుగు ప్రతిభ పరీక్ష, శతక పద్యాల పోటీ, ఉపన్యాసం పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కు కాళోజి చేసిన సేవలు, ఉద్యమం లో వారి పాత్ర వారి కవితల ద్వారా తెలంగాణ సమాజాన్ని ఉత్తేజ పరిచిన తీరు విద్యార్థులకు వివరించారు. కాళోజిలా ప్రశ్నించే తత్వం విద్యార్థులు అలవార్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు బందెల రాజు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఆగుర్తి సురేష్, లక్ష్మి కుమారి, సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

9

మంగళవారం సెప్టెంబర్ 10, 2024

www.navatelangana.com

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర:



కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జలగం సోమశేఖర్, ఉప్పెర గూడెం మాజీ సర్పంచ్ వేముల రఘు తల్లి ఉపేంద్ర (68)లు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటానని చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మాజీ సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య, నీలం సోమయ్య తదితరులు ఉన్నారు.

ప్రయాణికులు బురదలో నడిచేదెలా..!







అస్తవ్యస్తంగా మరిపెడ (బంగ్లా) బస్టాండ్.. పట్టించుకోని ఆర్టీసీ అధికారులు...!
బస్టాండ్‌ను బాగు చేయాలని ప్రయాణికుల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ:
అసలే బురద కాలం... ఆగని వర్షాలతో బస్టాండ్ అంతా బురదమయం.. ప్రయాణికులు కాలు మోపాలంటే యాడ జారిపడతామోనని భయపడుతున్న దుస్థితి నెలకొంది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని 1975 లో అనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు బస్టాండ్‌ను ప్రారంభించారు. ఆరోజు జనాభా అవసరాల రీత్యా చిన్న బస్టాండ్‌గా ఏర్పాటు చేశారు. కాని నేడు పెరుగుతున్న జనాభాతో అవసరాలకు అనుగుణంగా బస్టాండ్ మాత్రం పెరగలేదు కాని ఆర్టీసీకి రావలసిన ఆదాయాన్ని మాత్రం విపరీతంగా పెంచుకున్నారు. మేయిన్ బజార్ సుమారు 50 షాపులు పైగా ఆర్టీసీకి కిరాయిలు చెల్లిస్తున్నారు. కిరాయి కట్టని వారిని టెండర్ రద్దుచేసి మరో కొత్తవారికి అవకాశం ఇస్తున్నారు. అంతా బాగానే ఉంది కాని ప్రయాణికుల సౌకర్యానికి అభివృద్ధి ఏదని ప్రయాణికులు ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల బస్టాండులోకి భారీగా వరద నీరు చేరింది. బస్సుల రాకపోకలతో బస్టాండ్ బురద మడుగులా తయారైందని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మూడు జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేయడంలో ఆర్టీసీ యాజమాన్యం విఫలమైనట్లు ప్రయాణికులు మండిపడుతున్నారు. బస్సు ఎక్కాలంటే బస్టాండులోకి రావాలి. బస్టాండ్‌కు రావాలంటే బురదలో కాలు మోపాల్సిందే.. బురదతో బస్సు ఎక్కితే ఆర్టీసీ కండక్టర్ ఒప్పుకోవడం లేదని ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అంతేగాక బస్సు వచ్చిందని కంగారులో వెళుతున్న వారు బురదలో జారిపడి బట్టలు కరాబై ప్రయాణాన్ని రద్దు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయని మరో ప్రయాణికుడు ఆవేదన చెందారు.

ఆగిపోయిన కాంట్రాక్టు పనులు..?

మరిపెడ బస్టాండ్ లో సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి ఓ కాంట్రాక్టర్ సుమారు రూ.రెండు కోట్లతో టెండర్ పాడినట్లు తెలిసింది. వరుసగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఈపనులకు బ్రేకులు పడినట్లు ఆర్టీసీ శాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఎండాకాలంలో చేయవలసిన పనులు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో కాంట్రాక్ట్ చేసేది ఏం లేక పనులను నిలిపివేసినట్లు సదర్ కాంట్రాక్టర్ తెలిపారు.

బస్టాండ్ అంతా బురదమయం..!
బానోత్ బాలాజీ, బస్టాండ్ వాటర్ స్టాల్



నెలకు రూ.18 వేలు ఆర్టీసీ యాజమాన్యానికి అద్దె చెల్లిస్తున్నామని బస్టాండ్ వాటర్ స్టాల్ కు చెందిన బానోతు బాలాజీ తెలిపారు. గత రెండు నెలల నుంచి వర్షాలు రావడంతో బస్టాండ్ అంతా బురదమయంగా ఉందని, మా షాప్ కు ఎవరు కూడా రావడం లేదని, బురద ఉండటం వల్ల ప్రయాణికులు బస్టాండ్ రావాలంటే భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో బురద కాకుండా చూడాలని కోరారు.

బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలి..
పత్తేపురపు అర్జయ్య, వీసంపల్లి



మరిపెడ (బంగ్లా) ఆర్టీసీ బస్టాండ్‌కు రోజు వందలాది మంది ప్రయాణికులు వచ్చిపోతుంటారని ఇలాంటి రవాణా వ్యవస్థ కలిగిన బస్టాండ్ పట్ల ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం విడాలని వీసంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఆర్టీసీ ప్రయాణికుడు పత్తేపురపు అర్జయ్య ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఆర్టీసీ బస్టాండ్ ను వదిలి ప్రజలు తిరగని ఏరియాలకు రోడ్లు వేస్తున్న పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వాల పని విధానం మారాలని ఆయన కోరారు.

సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ..













నవతెలంగాణ- ఇనుగుర్తి
మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో పద్మ విభీషణ్ కాళోజీ నారాయణ రావు 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమ కారునిగా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, మాలోతు మంజుల మంగ్యానాయక్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, అంబేద్కర్ సంఘం నాయకులు గుజ్జునూరి వెంకన్న, పప్పుల వెంకన్న, బేతమల్ల మనోజ్, అమీర్, బెతమల్ల సురేష్, మలిశెట్టి రవి, సంజీవ, వెంకటేశ్వర్లు, అంజి, ప్రభాకర్, బూర రాజేష్, రంగన్న, మధు, కోటి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:
నిజం సర్కార్ నిరంకుశంపై గలమెత్తిన కవి రచయిత కాళోజి నారాయణరావు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం హైస్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం జరుపుకున్నారు. కాళోజి నారాయణరావు చిత్ర పటానికి ప్రధాన ఉపాధ్యాయులు ఎం. రామచంద్ర పూలమాతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలుగు భాష పై వ్యాచారచన పోటీ చిత్రలేఖనం, క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ యాసలో తెలంగాణ భాషలో ఆనాటి నిరంకుసత్వానికి నిరసనగా కలంతో కలం గొంతు విప్పిన కవి అన్నారు. ఈసందర్భంగా తెలుగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను బానోత్ హరి, పానుగోతు లాల్ సింగ్, ఆర్ శ్రీదేవిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

బయ్యారం:
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని కూడా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం అతని సేవల గురించి, అతని రచనల గురించి విద్యార్థిని విద్యారులకు వివరించారు. . ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కే.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్:
మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో సోమవారం తెలంగాణ ప్రజాకవి పుట్టుక నీది చావు నీది - బ్రతుకంతా దేశానిది అని నినదించిన కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ గడ్డమీది నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:
తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజల్లో రగిలించిన ప్రజా కవి కాళోజి నారాయణరావును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో వెలిగెత్తి చాటిన గొప్ప కవి కాళోజి అని కొనియాడారు, ఆయన చేసిన పోరాటాలు తెలంగాణ ప్రజలు మరువరన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు చంద్రప్రకాష్, నారాయణ, ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, రాజు ,నిమ్మల రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:
ప్రజా కవి కాళోజీ నారాయణరావు రచనలు జీవిత చరిత్రను యువత అధ్యయనం చేయాలని టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపా శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమం టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు రచనలు, జీవిత చరిత్రను నేటి యువత అధ్యయనం చేయాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, బలాస్తి రమేష్, మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.లింగారెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఉపేందర్, నాయకులు బి.శంకర్, బి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు:
తెలంగాణ కవి కాళోజి నారాయణ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేశారు ఆయన చేసిన సేవలను కొనియాడారు అలాగే మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, మండల పరిషత్ సిబ్బం,. ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత
విద్య హెర్బ్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ -మరిపెడ
ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదలకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బొట్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని జమ్మికుంట తండా బాధితులకు విద్య హెర్బ్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు మరిపెడ కాంగ్రెస్ మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్. తాజోద్దీన్ తో కలిసి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ పిలుపు మేరకు సంస్థ స్పందించి బాధితులకు సాయం అందించడం సంతోషంగా ఉన్నదన్నారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మాజీ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు అఫ్జల్, గండి వీరభద్రం, విద్యా హెర్బ్ జీఎం రాజేష్‌కుమార్, హెచ్ఆర్ సుధాకర్‌రెడ్డి, సయ్యద్ అవేజ్, నాయకులు ప్రమోద్, అక్బర్, మంగీలాల్, భిక్షపతి, రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వరద బాధితులకు 10 క్వింటాళ్ల బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల:
గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మం పట్టణంలో ముంపునకు గురైన వరద బాధితులకు మండలానికి చెందిన ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో 10 క్వింటాల బియ్యాన్ని అందించారు. ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వరంలో వరద బాధితుల కోసం 10 క్వింటాళ్ల బియ్యాన్ని సోమవారం సేకరించి వరద బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరద ప్రభావితం అయినా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి అండగా నిలిచేలా నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు. ఇంతటి కష్ట కాలంలో వరద బాధితుల కోసం ఫ్రెండ్స్ గ్రూప్ సహాయం అందించిన దాతలను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పి.కుటుంబ రావు, ఎం.వెంకట్‌లాల్, జి.లక్ష్మణ్ నాయక్, బి.నాగేశ్వరరావు, బి.హతీరాం, పాషా, ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు ఎండీ.షబ్బీర్‌ఖాన్, అబ్బాల్, ఎ.రాములు, విజయ్, సాయి, ఎం.నరేష్ రెడ్డి, టి.అఖిల్, సద్దాం, మహారాజ్ తదితరులు ఉన్నారు.

విశ్రాంత నిట్ ప్రొఫెసర్ కి 'అనంతయానం' పుస్తకం బహూకరణ

నవతెలంగాణ-కొత్తగూడ



మహబూబాబాద లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభకు వరంగల్ నిట్ ప్రొఫెసర్, జేజేవీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆదివాసీల సమస్యలు సవాళ్లుగా, వారి సంస్కృతి సంప్రదాయాలు శాస్త్రీయతకు దగ్గరగా ఉన్నటువంటి విషయాలను విశ్లేషస్తూ, ఆదివాసీ రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ రాసిన అనంతయానం పుస్తకాన్ని రాష్ట్ర జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మారెడ్డికి బహూకరించారు. రచయిత లక్ష్మీనారాయణను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో జేవీవీ జిల్లా బాధ్యులు తడకమళ్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, వనప్రేమి ఆక్టివిస్ట్ పుల్సం సాంబయ్య, గట్టు వేణు, జోగ సంపత్, చాపల సంపత్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-గార్ల:
నూతనంగా విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు ఈనెల 15వ తేదీ వరకు మండలంలో విద్యుత్ వినియోగదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎఈ మహేందర్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు తెల్లరేషన్ కార్డు, ఇంటి పన్ను రశీదు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డ్ జిరాక్స్ లతో రూ.938 చెల్లించి అయా గ్రామాలకు చెందిన లైన్‌ఇన్స్‌పెక్టర్, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్ మెన్‌లకు అందజేయాలని సూచించారు. ఈరుసుం చెల్లించి రశీదు పొందిన ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజాపాలనలో గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకోవాలని, ఈఅవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృతుల కుటుంబాలకు ముద్దసాని 'సురేష్' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన దీకొండ సోమయ్య (79), చిన్నవంగర గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జలగం సోమశేఖర్ (43)లు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, చిన్నవంగర మాజీ ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, బానోత్ వెంకన్న, రామ్‌రెడ్డి, కందుల యాకరాజు, యాసారపు రవి తదితరులు ఉన్నారు.



భాషోపాధ్యాయులకు ఘన సన్మానం..

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రజా కవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలు వేసి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారి మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. అలాగే కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.భిక్షం మాట్లాడుతూ ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ కాళోజీ కవిత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ భాషా దినోత్సవ గొప్పదాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు వడ్డెబోయిన శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్ లు కాళోజీ అంటే ఒక ప్రజాస్వామిక గొంతుక, ఒక ధర్మాగ్రహపు ధిక్కారం, హక్కుల ధ్వని, స్వేచ్ఛా నినాదం, కాళోజీ జీవితమే కవిత్వం, అతడు అలవోకగా జీవించాడని, అంతే అలవోకగా కవిత్వం రాశాడని, అతని మాట కవిత, అతని ఎద కవిత, అతని ప్రాణం కవిత, అతని కవిత్వంలో పలు కవిత పంక్తులను వివరించారు. తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఇరువురికి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజా, ఎం.ధనంజయ, ఇ.లక్ష్మీనారాయణ, రామేశ్వర్‌రావు, జి.దస్తగిరి, వి.శ్రీనివాస్, బి.రవీందర్, బి.సుధాకర్, కె.శ్రీనివాస్, బి.లక్ష్మయ్య పి.అరుణ, శోభ, నజీమా, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులుగా మహేష్ గౌడ్ నియామకం పట్ల గౌడ కులస్తుల హర్షం

నవతెలంగాణ-గార్ల:



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ నియామకం పట్ల మండల గౌడ కులస్తుల అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో సోమవారం మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, సమ్మయ్య గౌడ్‌లు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి గౌడ కులానికి చెందిన బొమ్మ మహేష్ గౌడ్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు టి.కృష్ణగౌడ్, ఎం.రవిగౌడ్, విజయరాముడు, వెంకటరాజ్యం, రాంబాబు, రాము, రంజిత్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో ఇల్లు దగ్ధం

రూ.2 లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-పెద్దవంగర:



షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని పిచ్చి బొజ్జ తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఆర్ఐ భూక్యా లష్కర్ తెలిపిన వివరాలు ప్రకారం తండాకు చెందిన భూక్య సోములు తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్ళారు. మధ్యాహ్నం సమయంలో షార్ట్ సర్క్యూట్ గురై, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు గమనించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, కూలర్, టీవీ, బీరువా, ఫర్నిచర్, బంగారం, 5 క్వింటాళ్ల బియ్యం, మొక్కజొన్నలు, వేరుశనగ తో సహా రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షాట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఆపదలో ఉన్నప్పుడే బాధితులను ఆదుకోవాలి..



ఏడీఏ వి.విజయచంద్ర.
ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ..

నవతెలంగాణ- మరిపెడ

ఆపదలో ఉన్నప్పుడే ముంపు బాధితులను ఆదుకొని సహాయం చేయడం గొప్ప దైవ కార్యమని మరిపెడ ఏడీఏ వి.విజయ్ చంద్ర అన్నారు. సోమవారం ఉల్లేపల్లి గ్రామంలో వరద బాధితులకు సహాయార్థం మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు .ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరిపెడ ఏడిఏ విజయచంద్ర , ఏవో వీరా సింగ్‌లు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలు వల్ల కుటుంబంతో నీట మునిగి సర్వస్వం కోల్పోయిన బాధితుల బాధ వర్ణనాతీతమన్నారు. మనం ఎవరికీ ఎంత సాయం చేసినా, వారు కోల్పోయిన దానికంటే ఎక్కువ తెచ్చి ఇవ్వలేమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ మరిపెడ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి చల్లా హరీష్, కోశాధికారి జడల సురేందర్, ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తి, కమిటీ మెంబర్స్ గూండాల ప్రసాద్, గుండాల అంబరీష , తొర్రూర్ అధ్యక్షులు మహేష్, దంతాలపల్లి అధ్యక్షులు గణేష్, గోపాల్ రెడ్డి, గర్రెపల్లి వెంకన్న, రమేష్‌రెడ్డి, నాగరాజు, రెడ్డి, గోపీకృష్ణ, ఉల్లపల్లి మాజీ సర్పంచ్ సి హెచ్ ప్రభాకర్, వెంకన్న, తిరుమల్ రావు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మావో పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల:

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. కమ్యూనిస్టు నేత మావో 48 వ వర్ధంతిని మండలంలోని గోపాలపురం గ్రామంలో ఎన్‌డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మావో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జి సక్రు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరని చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగిందని గుర్తు చేశారు.చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకుని, చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిలిచి పోయిందన్నారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు సిహెచ్ గణేష్, ఎం.వీరభద్రం, గోళ్ల మాధవరావు, రుక్మారావు, కొండలరావు, కొండలరావు, మల్లయ్య , బద్రి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే కనకయ్య

బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:



నిరుపేదలకు అండగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాసటగా నిలబడి వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గౌరారం గ్రామపంచాయితీ పరిధిలో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గౌరారం, కోడిపుంజులతండాలో తుఫాను దాటికి ఇండ్లు కూలడం జరిగిందని, ఈ విషయంపై ఎమ్మెల్యే కనకయ్య ఆదేశాల మేరకు బియ్యం, నిత్యావసర సరుకులు బాధిత కుటుంబాలకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా నిత్యావసర వస్తువులు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో మాందాటి శ్రీనివాస్, తాడబోయిన ప్రభాకర్‌యాదవ్, వట్టం సాంబశివరావు, శ్రీపతి ఉపేందర్, కోడి బుచ్చయ్య, కేశోజు నవీన్, అఖిల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులను ఆదుకున్న మాజీ సర్పంచ్ హరీష్‌నాయక్

బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం స్టేషన్ పట్టణంలో వారం రోజుల క్రితం అకాల వర్షం కారణంగా పట్టణంలోని అనేక వీధుల్లో వర్షపు నీరు చేరి ఇంటిలోని బియ్యం నిత్యవసర వస్తువులు , సరుకులు అన్ని మునిగిపోగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్‌నాయక్ స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శించి, సంతోష్ నగర్ కట్ట వీధిలోని 110 ఇళ్ల కుటుంబాలకు 15 కిలోల చొప్పున బియ్యం కేసముద్రం తహసీల్దార్ దామోదర్ కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ముత్యాల శివకుమార్, పోలేపాక నాగరాజు, తరల వెంకన్న, మిట్టగడుపుల జలంధర్, దేవేందర్‌నాయక్, శోభన్, బద్య, సోమరపు మదర్, లింగాల రమేష్, శ్రీధర్, గునిగంటి అశోక్, ఆంగోత్ మంగీలాల్, జగన్, బ్రహ్మచారి, అనిల్ రాథోడ్, సాయి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ మాతృభాష దినోత్సవ వేడుకలను పురష్కరించుకోని ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ జయంతిని సోమవారం ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కాళోజీ సేవలను కొనియాడారు. ఈసందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకులు వేముల రవీందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఎ ప్రసాద్ రావు, చాంప్లా, లక్మాలాల్, ఆనంద్ కుమార్, జి. సోమన్న, టి.నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, జి సుజాత, స్రవంతి, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

వరంగల్-ములుగు

మంగళవారం సెప్టెంబర్ 10, 2024 www.navatelangana.com

ప్రేరణఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన హాస్టల్ విద్యార్థులకు ఔటింగ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ సహకారంతో సోమవారం ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెల్లి ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన హాస్టల్ పిల్లలకు వారాంతంలో వినోదం, పౌష్టికాహారం అందజేయటానికి ప్రతినెలా ఒక రోజు ఔటింగ్ కార్యక్రమం చేపట్టారు. ప్రేరణఫౌండేషన్ కార్యదర్శి సిహెచ్. శ్రీలతరెడ్డి మాట్లాడు తూ పిల్లలందరూ కూడా ఇండోర్ గేమ్స్, హాకీ, క్రికెట్, ఫుట్ బాల్ తదితర సౌకర్యాలు భద్రకాళిపక్కన ఉన్నటువంటి ఒకఆట ఒక ప్రత్యేకమైన సౌకర్యాలు ఉన్నటువంటి చోట ఈ పిల్లలు 40 మంది పిల్లలకి ఆ వారాంతంలో ఈ వినోద కార్యక్రమాలు విహార కార్యక్రమాలు అందించి వారికి మంచి స్ఫూర్తి, ధైర మరి రోజు వారి పట్టణ విషయాల్లోపట్ల కూ డా ఆసక్తి పెంచటానికి స్వయంగా దాన్ని మొత్తం రూపకల్పన చేసుకుని ప్రతి నెల కూడా ఈ కార్యక్ర మాలు జరపటం అనేది పిల్లలకి ఎంతో సంతోషాన్ని స్ఫూర్తినివ్వడం ఇంకా పిల్లలు రోజువారి స్కూలు హెూంవర్క్ క్లాస్ వరకు పని పట్టణ ఎక్కడ ఒత్తిడిని అధిగమించడానికి కూడా ఎటువంటి ఒక ఒక గ్యాప్ ఒక ప్రత్యేకమైనటువంటి వారంతపు విరామం సౌకర్యాలు అందజేయడం అనేది మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస ఆవాస హాస్టల్ బాధ్యులు రంజిత్, మధుకర్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

అదనపు కట్నం కోసం భర్తతోపాటు అత్త వేధింపులు భరించలేక ఓవివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వరంగల్ మండలంలోని పైడిపల్లిలో చోటు చేసుకుంది. ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన రవిరాకుల స్వాతికి అదే గ్రామానికి చెందిన రవిరాకుల నిరంజన్‌తో ఐదేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి నైనా (4), కోహ్లీ (8నెలలు) అనే ఇద్దరు పిల్లలున్నారు. పెళ్లయినప్పటి నుంచి భర్త నిరంజన్‌తో పాటు అత్త అదనపు కట్నం కోసం స్వాతిని వేధించేవారు. ఈ క్రమంలో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ జరిగినా స్వాతి భర్త నిరంజన్, అతని తల్లిలో మార్పు రాలేదు. దీంతో విసిగిపోయిన స్వాతి ఈనెల 5న గడ్డి మందు తాగి విషయాన్ని తన తల్లి యశోదకు తెలిపింది. వెంటనే స్పందించిన యశోద స్వాతిని ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న స్వాతి సాయంత్రం మృతి చెందింది. మృతురాలి తల్లి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏనుమాముల సీఐ తెలిపారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మధ్యాహ్న భోజనం పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) అధ్యక్షురాలు భవాని అన్నారు. సోమవారం ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలో హరేరామ హరి కృష్ణ ప్రజలతో చర్చించి అమలు చేయనున్న సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంలో వల్ల వంట కార్మికులకు వీధిన పడే ప్రమాదం ఉందన్నారు. గత 22 ఏళ్లుగా మధ్యాహ్నభోజన పథకం ద్వారా కార్మికులువంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. వంట కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేసి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఉమా, చంద్రకళ పాల్గొన్నారు.

నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలి

మాజీ ఎంపీ వినోద్ కుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైకోర్టు ఆదేశాల మేరకు పార్టీమారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్‌లపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని, స్పీకర్ నిర్లక్ష్యం చేస్తే మేమే విచారణచేస్తామని హైకోర్టు స్పష్టం చేసిందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. స్పీకర్ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, ప్రశాంత్ బొంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



జిల్లా జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి జేయం స్వర్ణలత లెనినా అధ్యక్షతన సోమవారం జాతీయ పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మినీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించబోయే జాతీయ పోషణ మాసం ప్రత్యేక డ్రైవ్ ఉద్దేశ్యం, జిల్లా లో సాధించాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం అనేది మనిషి జీవితానికి ఆయువు లాంటిదని, సరైన పోషకాహారంతోనే చక్కని ఆరోగ్యం ఉంటుందని, చక్కని ఆరోగ్య వంతమైన మనుషులున్న సమాజం అన్ని విధాలుగా అభివద్ధి చెందుతుందని తద్వారా దేశ ఆర్థిక ప్రగతి పురోగమిస్తుందని కావున పోషకాహారం లోపాన్ని నివారించడం అంటే ఏ విధమైన ఆటంకాలు లేని దేశ అభివద్ధిని సాధించడమే అని అన్నారు. కావున అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్దిదారులకు ఇస్తున్న పౌష్టికాహారం వారు మాత్రమే వినియోగించేలా దాని ప్రాముఖ్యతను క్షేత్ర స్థాయి పర్యటనలో, లబ్దిదారుల గహ సందర్శన లో వివరించాలని అన్నారు. జిల్లా అధికారులు ముఖ్యంగా మండల ప్రత్యేకాధికారులు తమ క్షేత్ర స్థాయి పర్యటనలో తప్పకుండా మీ మండలాల పరిధిలో ని ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలు ఉన్న గ్రామాల్లో సందర్శించి వారి గహ సందర్శన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు , పిల్లల్లో రక్తహీనత, ముఖ్యంగా ఎస్ఏఎం పిల్లల సంఖ్య 248 ను, ఎం ఏ ఎం పిల్లల సంఖ్య 609 ను సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు క్షేత్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికార యంత్రాంగం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, సుపర్వైజర్లు, సిడిపిఒ లు కషి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1 నుండి 30 వ తారీఖు వరకు నిర్వహించబోవు ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగం గా జన్ ఆందోళన్ పోర్టల్ లో చేసిన రోజువారీ కార్యక్రమాలను ఆనలైన లో అప్డేట్ చేసి జిల్లాను జాతీయ స్థాయి లో ముందువరుసనలో ఉంచేలా కషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ పోషణ మాసం పోస్టర్ ను ఆవిష్కరించారు. దేశంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు తనవంతు కషి చేస్తానని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ మహేందర్ జీ, వైద్య అధికారులు, జిల్లా అధికారులు, సిడిపిఒ లు, పోషన్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ పట్ల భద్రతా నియమాలు పాటించాలి

ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు

నవతెలంగాణ-తాడ్వాయి

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీసీఎల్ ములుగు డీఈ పులుసం నాగేశ్వరరావు సూచిస్తున్నారు. ఈ మేరకు ఆయన పలు భద్రతా నియమాలను సూచించారు.

విద్యుత్ వైర్లు ఉన్న చోట్ల జాగ్రత్తగా ఉండాలని, కరెంట్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదమని పేర్కొన్నారు. వానాకాలం సీజన్ ముగిసే వరకు ప్రతి మండల/ సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణంలో జరిగే మార్పులను నిరంతరం గమనిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ములుగు జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఏఈలు, సబ్ ఇంజనీర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాలు పడేటప్పుడు సాధారణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు కింద సూచించిన స్వీయ జాగ్రత్తలు పాటించాలని డీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

- వర్షాలు పడేటప్పుడు స్టే వైర్, విద్యుత్ లైన్ల కింద, ట్రాన్సఫార్మర్ల వద్ద నిలబడొద్దు. వీలైనంతవరకు విద్యుత్ వైర్లకు, స్టే వైర్లకు, ట్రాన్సఫార్మర్లకు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి. పశువులను, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలి. ఎక్కడైనా రోడ్ మీద, నీటిలో కాని విద్యుత్ తీగ పడి వున్న యెడల ఆ తీగను తొక్కడం గాని, వాటి మీద నుండి వాహనాలు నడపడం చేయరాదు. ఒక వేళ ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి గాని, కింద ఇవ్వబడ్డ నెంబర్ల ద్వారా సంస్థ దష్టికి తీసుకురాగలరు.
- చెట్ల కొమ్మలపై, వాహనాలపై, ఇతర భవనాలపై తెగి పడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. భారీ గాలులు, వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్ కి తెలియజేయగలరు. విద్యుత్ అంతరాయం ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌కు సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన యూఎస్‌సీ నెంబర్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు అవకాశమున్న ప్రాంతాల్లో నివసించే వినియోగదారులు నీటి ప్రవాహం అధికంగా నున్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి. విద్యుత్‌కి సంబంధించి ఎలాంటి అత్యవసర పరిస్థితి వున్నా 1912 /18004250028 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు, సంబంధిత మండల విద్యుత్ ఏఈ లకు విద్యుత్ సంబంధిత సమస్యలు తమ దష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో గుర్తింపు పొందిన కుందూరు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులను, అంగన్వాడీ టీచర్లను జనగామ జిల్లా స్వేరోస్ విజయ్‌కుమార్ మాదారపు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రజాకవి కాళోజీ జయంతి, తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించనైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జట్టి రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు సన్మాన గ్రహీతలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ అతి ముఖ్యమైన దశ అని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా గంగం సతీష్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మండల లయన్స్ క్లబ్ ఏర్పడిన కొన్నేళ్లుగా అనేక సేవాకార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు కన్నా పరుశరాములు, బెజాడి సిద్ధులు, నరేడ్ల బాల్ రెడ్డి ఆంజనేయులు, పులిగిల్ల పూర్ణచందర్, రవీందర్ రెడ్డి, ముసిని రాజుగౌడ్, జిల్లారాజయ్య, రం గారెడ్డి, నరోత్తంరెడ్డి, సిద్ధిమల్లయ్య పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం

పాలకుర్తి తహశీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి

పేదలకు ఆదుకునేందుకే అన్నదానం చేయడం అభినందనీయం తహసిల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల గుడివాడ చౌరస్తాలో గల గణేశుని వద్ద చిదురాల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై లింగారెడ్డి తో కలిసి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి శుభాకాంక్షలు ఇలాంటి అవాంఛనీయ సంఘటన కమిటీలు సమయనం పాటించాలని సూచించారు. అన్నదానం నిర్వహించిన కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, కమిటీ గౌరవ అధ్యక్షులు మారం శ్రీనివాస్, చైర్మెన్ గంగు రఘు శర్మ ప్రధాన కార్యదర్శి కందుకూరి.రాజేంద్రచారి, తాళ్ల రామకష్ణ, బొమ్మిషెట్టి యెల్లేష్, కాటబత్తిని రమేష్, ఆకుల నాగరాజు లతో పాటు కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రానికి చెందిన సాంస్కృతిక సేన జన గామ జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ తల్లి బోయిని ల క్ష్మి అనారోగ్యతో మరణించారు. సోమవారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ , మండల ఇన్చార్జి బూడిద సదానందం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బుట్రెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సాదం విజయ మనోహర్, మాజీ సర్పంచ్ కేమిడి సాయి మల్లయ్య, సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసిలు కేమిడి బిక్షపతి, బర్ల మాధవీ కుమార్, రజిత ఉపేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల నర్సయ్య , ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు , చొక్క రెడ్డి , బెజ్జం ఆంజనేయులు , పడేదే రాజ శేఖర్ , వంగ ఉప్పలయ్య , కడకంచి రవి , తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బోయిని మల్లేశం తల్లి బొయిని లక్ష్మి మరణించగా సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య లక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు.

ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి













నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో కాళోజీ జయంతి వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్‌లో ఉన్న కాళోజీ విగ్రహానికి టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ. తెలంగాణ భాషను,యాసను అవమాణిస్తున్న తరుణంలో తెలంగాణ భాషాభిమానంతో తెలంగాణ భాషను విస్తృతం చేయడంలో, తెలంగాణ తొలి ఉద్యమంలో కీలకంగా పనిచేసి మరెందరికో దారి చూపించారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కృష్ణ, మండలాల బాధ్యులు ఆగయ్య, భాస్కర్, మర్రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జీజేసీలో ఘనంగా తెలంగాణా భాష దినోత్సవం

సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామలోని ధర్మకంచ, నందు తెలంగాణా వైతాలికుడు, ప్రజలపక్షం వహించిన ప్రజాకవి, రచయిత, ఉద్య మకారుడు, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ జయంతి వేడుకలు తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళా శాల ప్రిన్సిపాల్ నామని పావని కుమారి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి కళాశాల అధ్యాపకులు కాళోజిస్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకులు వెంకటేష్‌ని సన్మానించారు.. వ్యాస రచన, వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల, అధ్యాపకేతర బృందం విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

గొప్ప మానవతా వాది, ప్రజాకవి కాళోజీ

స్టేషన్‌ఘనపూర్ : గొప్ప మానవతావాది, ప్రజాకవి కాళోజీ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అభివర్ణించారు. పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకుని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరంతరం తెలంగాణ కోసం పరితపించిన కాళోజీ మానవీయ విలువలను చాటారని కొనియాడారు. కాళోజి జయంతి సందర్భంగా నాడు కేసీఆర్ తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి పొద్దు కాళోజి

పాలకుర్తి: తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణరావు అని పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో మండలంలోని బమ్మెరలో కాలోజీ జయంతి వేడుకల సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి, ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నా ఆరాధ్యుడు అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణరావుని గుర్తు చేశారు. తెలంగాణ భాష, యాస కొరకు శ్రమించిన అక్షర శిఖరం కాళోజి నారాయణరావు నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఈకార్యక్రమంలో కళావేదిక కార్యదర్శి దేవ సాని ఉపేందర్, భార్గవ్ గౌడ్, జగదీష్, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వారి విగ్రహానికి మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల చెర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గంధమల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ హైమద్, ఎండీ ఖైసర్, బొమ్మెన సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, తప్పెట్ల వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మార్సీనందు ఎంఎన్ఓ వెంకరెడ్డి ఆధ్వర్యంలో కట్యార్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

న్యూ లయోలా హైస్కూల్‌లో ...

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ, కుమార్‌పల్లి లోని న్యూ లయోలా హైస్కూల్ లో ధిక్కారస్వరం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయినిఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులు పువ్వులతో కాళోజీకి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసినటువంటి మహోన్నత వ్యక్తి కాళోజి నారాయణరావు అన్నారు. గత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించడానికి హర్షిస్తూ తెలంగాణ భాష గొప్పతనాన్ని ఈ భాషలోని మాధుర్యం గురించి విద్యార్థులకు వివరించారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

ఆత్మకూరు : మండలంలోని పెద్దాపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా కవి కాళోజి జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ప్రజల కోసం ధిక్కార స్వరాన్ని వినిపించి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి కాళోజీ అన్నారు. తన కవిత్వం రచనలతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహా వ్యక్తి కాలోజి నారాయణరావు అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాళోజీ చేసిన సేవలను గుర్తు చేసుకుని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తెలంగాణ భాష దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

ఉద్యమానికి ఊపిరి ఊదిన ధిక్కార స్వరం కాళోజి

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊదిన ధిక్కార స్వరం ప్రజాకవి కాళోజి నారాయణరావు అని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శాయంపేట తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం కాళోజి 110 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి చిత్రపటానికి తహసిల్దార్ సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంతా దేశానిది అని అన్నారు. ఆయన స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాళోజి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఆర్ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, రికార్డు అసిస్టెంట్ సత్యంలు పాల్గొన్నారు.

ఉద్యమమే ఊపిరిగా బతికిన వ్యక్తి కాళోజీ

హసన్‌పర్తి : ఉద్యమమే ఊపిరిగా బతికిన మహా మనిషి ప్రజాకవి కాళోజి నారాయణరావు అని హసన్‌పర్తి ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం కాళోజి జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ విగ్ర హానికి పూల మాల వేసి ఘన నివాళుర్పించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రా యుడు కాళోజీ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీవో కర్ణాకర్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి...

లింగాలఘణపురం : ప్రముఖ కవి సాహితీవేత్త కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలవేసి పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి, చైర్మన్ శ్రీలత రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ... పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని మనిషి ధర్మాన్ని ఎలిగెత్తి చాటిన గొప్ప మానవతావాది ప్రజా కవి కాళోజీ అని అన్నారు. తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ నిరంకుశ పాలకులను నిలదీసిన ప్రజా కవి కాళోజి చిరస్మరణీయుడని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిక్కచ్చితనం తన రచనలలో భాగమని నైజాం పాలనలో రజాకారులు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడి అరాచకాలు సష్టించినప్పుడు అవకాశం చిక్కితే ఆ పాలకులను కాటేసి తీరాలంటూ నా గొడవ ద్వారా స్పష్టంగా పిలుపునిచ్చారని అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు.





ట్రాన్స్‌కో డీఈఈని కలిసిన మల్కాపూర్ గ్రామస్తులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ కార్యాలయ నిర్వహణ అధికారి, డీఈఈ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం గణేష్ ను చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు, రైతులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో నామాల మల్లేష్, పసుల వెంకటేష్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఊరడి సతీష్‌లు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బచ్చన్నపేట

హైదరాబాదులో నాంపల్లి వద్ద ఏర్పాటుచేసిన చేనేత భారీ బహిరంగ సభకి పద్మశాలి సంఘం నాయకులు బయలుదేరే ముందు బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు పాలభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, గుర్రపు బాలరాజు, పాము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలి





నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ పోరాట స్ఫూర్తితో గిరిజనుల హక్కులను సాధించుకోవాలని సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి కొనసోత్ ప్రవీణ్ నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండలంలోని దుబ్బ తండా ఎస్సి, నారబోయిన గూడెం శివారు నల్లి గాని తండాలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భూక్య కిషన్‌నాయక్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవడంలో గిరిజనులు ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు చట్టసభల్లో గలం వినిపించాలని కోరారు. రాజ్యాధికారమే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమిస్తుందన్నారు. గిరిజన గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామాలుగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 10శాతం రిజర్వేషన్లను అమలు చేసి గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జీవో 33 కు చట్టబద్ధత కల్పించి గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడాలని తెలిపారు. తండాల్లో అభివద్ధి బోర్డును ఏర్పాటు చేసి, గిరిజన గ్రామపంచాయతీ పరిధిలోగల ఉద్యోగాలన్నీ గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత గిరిజనులు అభ్యున్నతి కోసం, వారి సంక్షేమం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు మంత్రి పదవులు ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో కార్పొరేషన్ల చైర్మన్లుగా గిరిజనులకు అవకాశం కల్పించాలని కోరారు. రాజ్యాధికారమే లక్ష్యంగా గిరిజనులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్టీ కమిషన్ పాటు ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో శాతాపురం మాజీసర్పంచ్ భూక్య బీకోజి, తొర్రూరు సొసైటీ వైస్‌చైర్మన్ బానోతు రాందస్, ధరావత్ సోమన్న భూక్య సుమన్, హపవత్ నరేష్, భూక్య భాస్కర్, భూక్య రాజన్న, ధరావతు నరసింహ, గుగులోతు బాలు, బానోతు వెంకటయ్య, భానోత్ మంగ్య, కునుసోతు హుస్సేన్, మూడవత్ మజీద్, భానోత్ సతీష్, బానోత్ శ్రీధర్, మూడవత్ భాష, మూడవత్ జన్య, బానోతు నరసింహ, కునుసోత్ బాలు, మూడవతు ప్రవీణ్ నాయక్, గుగులోతు రాములు, గుగులోతు జలంధర్, గుగులోతు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌నాయక్

ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం

తరిగొప్పుల : ప్రభుత్వం గిరిజనలుకి కి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జనగామ జిల్లా రైతుసేన అధ్యక్షుడు మూడవత్ రాజు నాయక్ డిమాండ్ చేశారు. సేవా లాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సభావత్ అల్పతి నాయక్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడవత్ రాజు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపునిచ్చారు.బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన తండా, గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఎస్టి కమిషన్, ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్, గుగులోత్ ప్రవీణ్ నాయక్, బానోత్ సుమన్ నాయక్, భూక్య ధనుష్ నాయక్, జానునాయక్, మాజీ ఎంపిటిసి జూమ్లాల్ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు యాదయ్య, లావుడ్యే ఫుల్ సింగ్, లావుడ్యే తిరుపతి, జరుపుల రవి, గూగులోత్ టోలియా, రాందాస్ రమేష్,తిరుపతి, రాజేందర్ పాల్గొన్నారు.

బీసీకులాల ఐక్య వేదిక సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 12న గురువారం హైదరాబాద్ మల్కాజిగిరి సంతోష్ మా వినాయక్ నగర్‌లో ఉదయం 10:30 గంటలకు జరగనున్న బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని అన్ని బీసీ కులాలు కలిసి రావాలని సంఘం నాయకులు పంకెర్ల కుమారస్వామి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం కాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీడిత కులాల ప్రజలే మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పసిపిల్లల నుండి ముసలి వరకు ప్రాణ త్యాగాలకు సైతం లెక్క చేయక తెలంగాణ ద్యాస శ్వాసగా పోరాడింది బహు జన కులాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్యా పురం గ్రామ మాజీ సర్పంచ్ గాదం యాదగిరి యాదవ్, ఐరబోయిన రాజు యాదవ్, ఉప్పు కుమారస్వామి యాదవ్,బోయిని శ్రీనివాస్ యాదవ్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

చేపలే మత్స్యకారుల జీవితాలకు ఆధారం

నవతెలంగాణ-పర్వతగిరి



మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం కావాలంటే వారికి చేపల పెంపకం కీలకం అని ముదిరాజ్ కుల పెద్దలు తెలిపారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం లోని కడారిగూడెం చెరువు, కమ్మంకుంట, తెట్టేకుంట, రాయికుంట, శనిగలకుంట, కోమటికుంటలలో సుమారు 4 లక్షల చేప పిల్లలను సోమవారం ముదిరాజ్ కుల సంఘం పెద్దలు వదిలారు. డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత మత్స్యకారులకు లేనందున వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేయాలని మత్స్యకారులు కోరారు.